

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 7 ఆగష్టు , 2025 | 16 పేజీలు


# బంద్ సక్సెస్

**ఎమ్మెల్యేకి ప్రజల సమస్యలు పట్టవా.. సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ...**
**సిపిఎం ఆధ్వర్యంలో వెంకటాపురం మండల బంద్ సక్సెస్...**
**రోడ్డు నిర్మాణానికి 100 కోట్లు నిధులు కేటాయించే వరకు పోరాటం..**
**అత్యవసర రవాణాకు రోడ్డు గుంతలతో నరకం చూస్తున్న ప్రజలు...**



2వ పేజీలో...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త : ప్రజా సమస్యలపై అనేకసార్లు గళమెత్తిన సిపిఎం పార్టీ మరో మారు ఏజెన్సీ ప్రాంత ప్రధాన రహదారి సమస్యల పరిష్కారం కొరకు ముందుకు కదిలింది. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామంటూ అధికారులు చెబుతున్న మాయ మాటలతో విసిగి వేసారిన ఏజెన్సీ ప్రాంత ప్రజల పక్షాన పోరాటానికి సిపిఎం పార్టీ సిద్ధపడింది. అనేక సమస్యల పరిష్కారానికి దారి చూపిన ఎర్రజెండా మరో మారు ఏజెన్సీ ప్రాంత రహదారుల దుస్థితిని, స్థానిక మండలాల ప్రజలు రహదారుల సౌకర్యాలు లేక పడుతున్న అవస్థలపై ప్రభుత్వం దృష్టిలో పడేలా వెంకటాపురం మండల బందుకు పిలుపునిచ్చి మరో మారు వార్తల్లో నిలిచింది. సిపిఎం వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంధు మండలాల్లోని ఏదిర, సూర వీడు, అలుబాక,అంకన్నగూడెం వెంకటాపురం మండల కేంద్రంలో సంపూర్ణ బంధు నిర్వహించింది.

# నేనే రాజు నేనే మంత్రి



## మై ధార్‌ఖార్.. ఈ గుడి నాది

- ఐ డోంట్ కేర్... నా రూటే సఫరేటు...
- పత్రికల్లో కథనాలు రావడం సర్వసాధారణం..
- నేను ఎక్కడ ఉన్నా వివాదాల్లో దిట్ట
- నాకు ప్రభుత్వం, అధికారుల అండదండలు ఉన్నాయి..
- నాపై ఎన్ని కథనాలు వచ్చినా ఒరిగేది ఏం లేదు..
- కింది స్థాయి సిబ్బందితో పదోన్నతి కోసం పాకులాట

2 లో..

కాళేశ్వరం, ప్రభాతవార్త : ఐ డోంట్ కేర్.. నా రూటే సఫరేటు అంటూ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ ఉద్యోగి వాలకం. వివరాల్లోకి వెలితే.. జయ శంక ర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్య క్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ఓ కీలక ఉద్యోగి వ్యవహారం పట్ల 'ప్రభాతవార్త' కథనం వెలువరించింది. ఆలయంలో అతగాడి వ్యవహారం చేస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో వివరాలు సేకరించి కథనాన్ని ప్రచురించింది. కానీ తమకేం ఎరుగను అన్నట్లుగా తన భింకాన్ని ప్రదర్శిస్తూ నాపై వార్తలు రావడం సహజం నేను ఓ సెలబ్రేటీ అన్నట్లుగా పలువురికి తెలుపుతున్నట్లు సమాచారం. సదరు ఉద్యోగి ఎక్కడా విధులు నిర్వర్తిం చిన వార్తల్లోకి ఎక్కడం కొసమెరుపు. నేను ఎక్కడా ఉన్న వివాదాలు నాతోనే ఉంటాయి అయినను కూడా నన్ను ఎవరూ కూడా ఏంచేయలేరు అంటూ నా రూటే సఫరేటు నాకు అందరి అండదండలు ఉన్నాయని కితాబు ఇవ్వడం పట్ల సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## కనిమొళిని కలిసిన మంత్రి సీతక్క, మేయర్ సుధారాణి



అమలవుతున్న పథకాల అమలు పురోగతి పై చర్చ

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

డిఎంకేకు చెందిన లోక్ సభ సభ్యురాలు కనిమొళిని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గ్రేటర్ వరం గల్ మేయర్ గుండు సుధారాణి ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో అమలవు తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ఇరువురు నేతలు పంచుకున్నారు. అనంతరం కనిమొళి సీతక్కను తమిళనాడు రావాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానం పట్ల సీతక్క ఏంపికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భద్రకాళి ఆలయంలో వనమహోత్సవం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన వన మహోత్సవం బుధవారం నిర్వహించారు.



2వ పేజీలో...

# ఐ డోంట్ కేర్...

- నా రూటే సఫరేటు...
- ఆలయానికి నేనే రాజు నేనే మంత్రి..!?
- పత్రికల్లో కథనాలు రావడం సర్వసాధారణం..
- నేను ఎక్కడ ఉన్నా వివాదాల్లో దిట్ట
- నాకు ప్రభుత్వం, అధికారుల అండదండలు ఉన్నాయి..
- నాపై ఎన్ని కథనాలు వచ్చినా ఒరిగేది ఏం లేదు..
- కింది స్థాయి సిబ్బందితో పదోన్నతి కోసం పాకులాట

**కాళేశ్వరం, ప్రభాతవార్త**

ఐ డోంట్ కేర్..నా రూటే సఫరేటు అంటూ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ ఉద్యోగి వాలకం. వివరాల్లోకి వెలితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ఓ కీలక ఉద్యోగి వ్యవహారం పట్ల 'ప్రభాతవార్త' కథనం వెలువరించింది. ఆలయంలో అతగాడి వ్యవహారం చేస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో వివరాలు సేకరించి కథనాన్ని ప్రచురించింది. కానీ తమకేం ఎరుగను అన్నట్లుగా తన భింకాన్ని ప్రదర్శిస్తూ నాపై వార్తలు రావడం సహజం నేను ఓ సెలబ్రేటీ అన్నట్లుగా పలువురికి తెలుపుతున్నట్లు సమాచారం. సదరు ఉద్యోగి ఎక్కడా విధులు నిర్వర్తించిన వార్తల్లోకి ఎక్కడం కొసమెరుపు. నేను ఎక్కడా ఉన్న వివాదాలు నాతోనే ఉంటాయి అయినను కూడా నన్ను ఎవరూ కూడా ఏంచేయలేరు అంటూ నా రూటే సఫరేటు నాకు అందరి అండదండలు ఉన్నాయని కితాబు ఇవ్వడం పట్ల సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నాపై ఎన్ని కథనాలు రాసుకున్న నాకు ఒరిగేది ఏం లేదని, నేను చేసేది మాత్రం చేయక తప్పను అని బాహటంగానే కొందరి ముందు తెలుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆలయానికి వస్తున్న



భక్తులకు కూడా కనీస మర్యాద కూడా ఇవ్వకుండా గర్వంగా ఉండడం తన నైజం. అదేవిధంగా కింది స్థాయి సిబ్బంది అన్న అతనికి చిన్నచూపు. అదే మహిళల పట్ల డ్రెస్‌లను కూడా వివరించి మాట్లాడుతూ వారిని హేలన చేస్తున్నాడని కొంతమంది మహిళలు తెలుపుతున్నారు. దీనిపై సంబంధిత యంత్రాంగం విచారణ చేపట్టి చర్యలు చేపట్టకుండా తనకే ఒత్తాసు పలుకుతు సన్నాయి నొక్కులు నొక్కడం పట్ల ఆ అవినీతి 'ప్రసాదం'లో తమకేమైనా భాగస్వామ్యం ఉందోనని పలువురు చర్చించుకుంటున్నారు. టెండర్లు, ఉద్యోగ నియామకాలు ఇతరత్రా పనులల్లో చేతివాటం ఎక్కువగానే ప్రదర్శించారని తెలుస్తోంది. సరస్వతి పుష్కరాల సమయంలో వచ్చిన నిధుల విషయంలో కూడా గోల్‌మాల్ జరిగిందనే సమాచారం లేకపోలేదు. ఏది ఏమైనా సదరు ఉద్యోగి వ్యవహారం పట్ల కాళేశ్వరం సోషల్ మీడియా గ్రూపులో పేరు పెట్టకనే కామెంట్ల రూపంలో వేడివేడిగా గ్రూపు సభ్యులు పోస్టులు చేయడం గమనార్హం. ఇలాంటి విమర్శలకు తావునిస్తున్న ఉద్యోగికి మద్దతు ఎవరెవరూ ఉన్నారో 'ప్రభాతవార్త' అనేక కోణంలో దర్యాప్తు చేపట్టి త్వరలో నిజానిజాలను వెలుగులోకి తేనున్నది. అంతేగాకుండా సదరు ఉద్యోగి చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న పేద మహిళల పట్ల కూడా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఇన్ని వివాదాలు, అభ్యంతరాలు కలిగిన ఉద్యోగి పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో విధులు నిర్వర్తించడం ఆ శివయ్యకు కూడా నచ్చదు కాబోలు. పుణ్య స్నానాలు చేసిన ఆలయంలో స్వామి వారికి మొక్కులు చెల్లించుకుందామనుకున్న భక్తులకు ఇలాంటి వారు ఎదురైతే ఇక అంతే సంగతులు మరి. ఇప్పటికైనా సంబంధిత దేవాదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులు సదరు ఉద్యోగి వాలకం పట్ల సమగ్ర విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## బంద్ సక్సెస్

-సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ

-రోడ్డు నిర్మాణానికి 100 కోట్లు నిధులు కేటాయించే వరకు పోరాటం..

-అత్యవసర రవాణాకు రోడ్డు గుంతలతో నరకం చూస్తున్న ప్రజలు...

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త:**

ప్రజా సమస్యలపై అనేకసార్లు గళమెత్తిన సిపిఎం పార్టీ మరో మారు ఏజెన్సీ



ప్రాంత ప్రధాన రహదారి సమస్యల పరిష్కారం కొరకు ముందుకు కదిలింది. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామంటూ అధికారులు చెబుతున్న మాయ మాటలతో విసిగి వేసారిన ఏజెన్సీ ప్రాంత ప్రజల పక్షాన పోరాటానికి సిపిఎం పార్టీ సిద్ధపడింది. అనేక సమస్యల పరిష్కారానికి దారి చూపిన ఎర్రజెండా మరో మారు ఏజెన్సీ ప్రాంత రహదారుల దుస్థితిని, స్థానిక మండలాల ప్రజలు రహదారుల సౌకర్యాలు లేక పడుతున్న అవస్థలపై ప్రభుత్వం దృష్టిలో పడేలా వెంకటాపురం మండల బందుకు పిలుపునిచ్చి మరో మారు వార్తల్లో నిలిచింది. సిపిఎం వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంధు మండలాల్లోని ఏదిర, సూరవీడు,అలుబాక, అంకన్నగూడెం వెంకటాపురం మండల కేంద్రంలో సంపూర్ణ బంధు నిర్వహించింది. ఈ క్రమంలో జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ మాట్లాడుతూ గత పది రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో రోడ్ల సమస్యపై నిరంతర పోరాటం కొనసాగుతుందని అందులో భాగంగానే ఈరోజు మండల బంధు నిర్వహించడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అత్యంత దుర్భరంగా ఉన్న ప్రధాన రహదారుల దుస్థితిపై నిర్వహించిన ఈ బందులో మండలంలోని వ్యాపారస్తులు, ఉద్యోగులు,విద్యార్థులు,మేధావులు ప్రజలు సంపూర్ణ బంద్ నిర్వహించారు. చర్ల వెంకటాపురం ప్రధాన రహదారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మండల ప్రజలు సహకరించారని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం గత పది రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటం పట్ల సానుకూలంగా వ్యవహరించడం లేదని ఆ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో రహదారి వ్యవస్థ చిన్నాభిన్నమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రజలు కష్టాల్లో ఉంటే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేకు చీమకుట్టినట్లయినా లేదని.. అసలు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఉన్నారా అనే అనుమానం వస్తుందన్నారు.భద్రాచలం నుంచి గత నెల రోజులుగా బస్సులు లేక, ఈ మండల కేంద్రానికి రావాలంటే ఆటోలలో ప్రయాణం



చేయలేక నానా అవస్థలు పడుతున్నారని గత పది రోజులుగా చేస్తున్న పోరాటంతో కంటితుడుపు చర్యలుగా బస్సులు పంపారని, ఏజెన్సీలో పూర్తిస్థాయిలో బస్ సర్వీస్ కొనసాగుతుందనే నమ్మకం లేదన్నారు. హనుమకొండ నుంచి వచ్చే సర్వీస్ లను యాకన్నగూడెం నడిపించాలని మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసేంతవరకు ఆందోళన కొనసాగుతుందని,అవసరమైతే అఖిల పక్షానికి పిలుపునిస్తామని సిపిఎం రాష్ట్ర నాయకత్వం సహకారంతో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామన్నారు.ఇక్కడున్న వనరులను ప్రభుత్వాలు కాజేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని,వాటి నుంచే వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ఇక్కడున్న పేద ప్రజలు ఆదివాసులు దళితులు, బీసీల మీద లేదని వాళ్ళ బాగోగులు పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదని ఇసుక ద్వారా వచ్చే ఆదాయాన్ని ఖజానాలో వేసుకొని పబ్బం గడుపుతున్నారని,దాని నుంచి వచ్చిన వాటాను ఇక్కడ ప్రాంత ప్రజలకు ఖర్చు పెట్టేందుకు టిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమాత్రం సుముఖంగా లేవని ఇసుక లారీల వలన మరొక 30 సంవత్సరాల అభివృద్ధి వెనుకబడిందని, జాతీయ రహదారులు విస్తరిస్తున్న క్రమంలో నియోజకవర్గం నుంచి మండల కేంద్రాలకు రహదారులు ధ్వంసమయ్యి, ఈ ప్రాంతంలో 40 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే నాలుగు నుంచి ఐదు గంటలు పట్టే పరిస్థితి ఉందన్నారు.జిల్లా మంత్రి సీతక్క,నియోజకవర్గ ఇన్చార్జి మంత్రులు పొంగులేటి,తుమ్మల ఎందుకు స్పందించడం లేదన్నారు.వాజేడు, వెంకటాపురం మండలాల ప్రజలు లేక భద్రాచలం నియోజకవర్గంలో లేరా అని ప్రశ్నించారు.నిధులు మంజూరు చేసేంతవరకు పోరాటం కొనసాగుతుందన్నారు.ఏజెన్సీ ప్రాంత ప్రజలు నరకయాతన పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని,ఈ సమస్యలు ప్రభుత్వానికి పట్టవా అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొప్పుల రఘుపతిరావు అన్నారు.ఇసుక లారీలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించాలని రోడ్లమీద నిలిపేందుకు ప్రయత్నం చేస్తే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఇసుక లారీల వలన అంబులెన్సులు వెళ్లడానికి దారి లేని పరిస్థితి ఉందన్నారు.విద్యార్థులు పాఠశాలకు రావాలన్న,ఉద్యోగులు ఆఫీసులకు రావాలన్నా నరకయాతన పడుతున్నారని,తక్షణం ప్రభుత్వం స్పందించాలని, లేనిచో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గ్యానం. వాసు, నాయకులు కుమ్మరి. శ్రీను, కట్ల. నరసింహచారి, వంకా. రాములు, చిట్టెం. ఆదినారాయణ, తోట నాగేశ్వరరావు, బొగట విజయ్, బొగట. సాంబశివరావు, గుండమ్మల. ప్రసాద్, జజ్జరి. దామోదర్ తదితరులు పాల్గొన్నారు

## భద్రకాళి ఆలయంలో వనమహోత్సవం



**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన వనమహోత్సవం బుధవారం నిర్వహించారు. కమీష నర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశముల మేరకు దేవాలయ ప్రాంగ ణంలో 50 రకాల పూలు మరియు పండ్ల మొక్కలు నాటుట జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డా బి. శివసుబ్ర హ్మణ్యమ్, ధర్మకర్తలు తానుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, బింగ్ సతీష్, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, దేవాదాలయ కార్యనిర్వహణాధికారి సహాయ కమీషనర్ రామల సునీత, భద్రకాళి శేషు, పర్యవేక్షకులు విజయకుమార్, కృష్ణ, శ్యామ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో గల ఈ.వీ.ఎం గోడౌన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో గల ఈ.వీ.ఎం గోడౌన్ కేంద్రాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ.వి.ఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలా తనిఖీ చేయ డం జరుగుతుందని, అందులో భాగంగా బుధవారం ఈవీఎం గోడౌన్ కేంద్రా న్ని సందర్శించడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట జగి త్యాల ఆర్డీఓ మధుసూదన్, కలెక్టరెట్ ఏ.ఓ. హాకీం, ఎలక్షన్ సూపరింటెండెంట్, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్‌కు నివాళులు అర్పించిన జగిత్యాల టిఎన్జీఓలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

తెలంగాణ సిద్ధాంత కర్త .ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ గారి జయంతి సంద ర్భంగా ఈరోజు నాంపల్లి హైదరాబాద్ లోని టిఎన్జీఓ కేంద్ర సంఘం కార్యాల యంలో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి పాల్గొని తెలంగాణ స్ఫూర్తి ప్రధాత స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, జగిత్యాల జిల్లా నాయకులు రవీందర్, శ్రీనివాస్ స్వామి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తల్లి పాల వారోత్సవాలు

**సారంగాపూర్ ప్రభాత వార్త:**



సారంగాపూర్ మండలం కేంద్రం లో మహిళాభి .వృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్టు ఆధ్వ ర్యంలో బుధవారం తల్లి పాల వారోత్సవాలను ఘ నంగా నిర్వహించారు కార్య క్రమంలో భాగంగా పుట్టిన ప్రతి బిడ్డ కు తల్లి పాలు పట్టించాలని ఆ పాలలో ఎన్నో పోషక పదార్థాలు కలిగి ఉండడం వలన బిడ్డ యొక్క వ్యాధి నిరోధక శక్తి మెరుగు పడటంతో పాటు బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తుందని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు కాబట్టి ప్రతి బిడ్డకు డెలివరీ అయిన వెంటనే పాలు పట్టించాలని ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర పానీయాలు ఇవ్వకూడదు అని ఆరు నెలల నిండిన తర్వాత అనుబంధ పోషక ఆహారము మొదలు పెట్టాలని రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కూడా ఇవ్వాలని తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎండి వాహిఉద్దీన్, ఎంపీడీవో గంగాధర్, మెడికల్ ఆఫీసర్ రాధ, గ్రామ కార్యదర్శులు ప్రేమలత, నాగరాజు, సూపర్వైజర్ లత ఏఎన్ఎంస్,ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ సంధ్యారాణి, విజయలక్ష్మి ్ర,లక్షి ్రతల్లులు పిల్లలు పాల్గొన్నారు

# రక్త దానం చేసి చైతన్య స్ఫూర్తిని చాటుకున్న యువత

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్**



నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పుట్టినరోజు సందర్భంగా నర్సంపేట పట్టణంలో నెక్కొండ రోడ్ లో గల గ్రీన్ స్టార్ హాస్పిటల్ నందు , రెడ్ క్రాస్ మరియు సంజీవిని బ్లడ్ బ్యాంకుల ద్వారా మెగా రక్తదాన శిబిరం నిర్వహించడమైనది..గత ఎనిమిది సంవత్సరాలుగా వీరి ఇద్దరి పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 105 మంది యువకులు రక్తదానం చేసి వారి యొక్క చైతన్య స్ఫూర్తిని చాటుకున్నారు.సామాజిక చైతన్య కలిగిన యువత తమ వంతు బాధ్యతగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు..మెగా రక్తదాన శిబి రంలో పాల్గొని రక్త దాతలుగా నిలిచిన నియోజకవర్గం యువకులకు పార్టీ శ్రేణులకు మా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు, విజయవంతం చేసిన యువతకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించిన రాష్ట్ర నాయకులు రాయుడి రవీందర్ రెడ్డి గారు, జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి గారు, లెక్కల విద్యాసాగర్ రెడ్డి గారు, నామాల సత్యనారాయణ గారు ,పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి గారు మాజీ ఎంపీపీ కాట్ల భద్రయ్య గారు పిఎసిఎస్ చైర్మన్ ఊరటి రవి గారు బిఆర్టియు జిల్లా అధ్యక్షులు యువరాజు గారు ,మాజీ కౌన్సిలర్ మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు యూత్ నాయకులు పాల్గొన్నారు.




## కాల్‌నాయక్‌తండాలో తల్లిపాల వారోత్సవాల వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని అంగన్వాడీ కేంద్రంలో ఇందుకు సంబంధించిన ప్రదర్శన చేపట్టారు. శిశువులు ఆరోగ్యంగా ఉండాలని వారి ఎదుగుదలకు రోగ నిరోదక శక్తి పెరిగేందుకు తల్లిపాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. అప్పుడే పుట్టిన చిన్నారులకు తల్లిపాలు అందించాలన్నారు. అలాగే చిన్నారులకు ఎలాటి ఆహారం అందివ్వాలో వారు తల్లులకు వివరించారు. పాఠశాల హెచ్ఎం రవి, ఉపాధ్యాయుడు కిరణ్, అంగన్వాడీ టీచర్లు కుంథ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వన ప్రేమి అవార్డు గ్రహీత గోకా రామస్వామి 71వ జన్మదిన వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



పట్టణంలోని శాంతి వనంలో పట్టణానికి చెందిన పర్యావరణ వేత్త, వన ప్రేమి అవార్డు గ్రహీత గోకా రామస్వామి 71వ జన్మదిన వేడుకలు బంధు మిత్రులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలే ప్రాణం గా తన పుట్టినరోజు సందర్భంగా ప్రతీ సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సమాజం లోని ప్రతీ ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమం గా చేపట్టి అడవుల శాతాన్ని పెంచడానికి సామాజిక బాధ్యత గా గుర్తించి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అతిథులు, ఆత్మీయులు గోకా రామస్వామిని శాలువా, పూల బొకేతో సన్మానించారు. గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గోకా వినోద్, దంపతులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, సామాజిక కార్యకర్త మొగిలి చర్ల రాము, కాంగ్రెస్ నాయకులు బీరం భరత్ రెడ్డి, దూదిమెట్ల కుమార్, మదాసి రవి ఆర్టిస్ట్ రాజు, గుగులోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హైస్కూల్‌లో తిధి భోజనం

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు తిధి భోజనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ ఒక ప్రత్యేకమైన కార్యక్రమం సందర్భంగా నిర్వహించే భోజన కార్యక్రమాన్ని తిధి భోజనం అంటారని ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో హర్షనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణచారి పెళ్లిరోజును పురస్కరించుకొని విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణచారితో పాటు ఉపాధ్యాయులు తిరుపతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## డిల్లీ ఆందోళనలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి

**-బీసీ రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్**

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వరంగల్ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ ఓర్సు తిరుపతి డిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో రాహుల్‌గాంధీ ఆదేశాలను ముందుకు తీసుకుపోతున్న క్రమంలో ఇట్టి బీసీ బిల్లును వ్యతిరేకిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానం సరికాదన్న దేశవ్యాప్తంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా ఈ బిల్లు ఉంటుందన్నారు. బిల్లు అమలు కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఆందోళను మరింత ఉదృతం చేసేందుకు తమవంతు కృషి ఉంటుందని అన్నారు. ఆయనతో పాటు పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమర్, ఇతర నాయకులు ఉన్నారు.

## తల్లిని ఇంటి నుండి గెంటివేసిన కొడుకు కోడలు

**-చేరదీసిన సఖీ సెంటర్**

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



వృద్దురాలైన తల్లిని ఆదరించాల్సిన ఓ కొడుకు తన భార్యతో పాటు తన తల్లిని ఇంటి నుండి గెంటివేయడంతో ఆ వృద్దురాలు అధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించిన సఖి సెంటర్ సిబ్బంది ఆ వృద్దురాలిని చేరదీశారు. వివరాల్లోకి వెళితే నెక్కొండ మండలం చిన్నకోర్పోలు గ్రామానికి చెందిన బత్తిని సంపతమ్మకు ఇద్దరు కూతుళ్లు కొడుకు ఉన్నారు. సంపతమ్మ తన ఇంట్లోనే ఏడాది నుంచి ఒంటిరిగా ఉంటుంది. ఈ రెల రెండున కొడుకు కోడలు తనను కొట్టి ఇంట్లో నుంచి గెంటి వేయడంతో సంపతమ్మ స్థానిక ఆర్డీవో ఉమారాణికి ఫిర్యాదు చేయగా ఆర్డీవో నెక్కొండ ఎస్ఐ మహేందరెడ్డికి ఫిర్యాదు చేశారు. వెంటనే వారిపై కేసు నమోదు చేసి ఇట్టి విషయాన్ని జిల్లా సఖీ సెంటర్‌కు తెలియజయగా సఖి సెంటర్ కేస్ వర్కర్ తిరుమల మల్టీ పర్పస్ వర్కర్ సుజాతలు చేరదీశారు.

## అట్టహాసంగా పోచమ్మ బోనాలు

నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త



గ్రామ దేవతైన పోచమ్మతల్లి బోనాల పండుగ మండలంలోని అన్ని గ్రామాలలో అట్టహాసంగా కొనసాగింది. వేకువ జామునుండే మహిళలు బోనం ఎత్తుకొని పోచమ్మతల్లి దేవాలయానికి బయలుదేరి తమ మొక్కలను సమర్పించుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో డప్పు చప్పుళ్లు కోలాటాలు, బోనాల ప్రదర్శనతో పండుగ వాతావరణం అంబరాన్ని అంటింది.

## ఘనంగా సార్ జయంతి వేడుకలు

నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫేసర్ జయ శంకర్‌సార్ జయంతి వేడుకలు మండలం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో బుధవారం రాజకీయాలకు అతీతంగా జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడంతో పాటు ఆయన సూచించిన విషయాలను గుర్తు చేసుకున్నారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో పి.రవి, వివిధ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల స్థానిక నాయకులు జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి ఆ మహానుభావుడి ఆశయ సాధన కోసం నేటి యువత యువత ముందుకు సాగాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నడుమ ఉపాధ్యాయులు జయశంకర్‌సార్ జయంతి వేడుకలు నిర్వహించగా బోల్లోనిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు జయశంకర్‌సార్ చిత్రపటాలను గీసి పలువురిని అబ్బూర పరిచారు. మొత్తంగా జయశంకర్‌సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

# కాటారం వార్త

# అవినీతి అక్రమాలకు అడ్డగా కాళేశ్వరం దేవాలయం..!

**-బిజెపి మండల ప్రధాన**

**కార్యదర్శి బొల్లం కిషన్**

*కాళేశ్వరం, ఆగష్టు 6, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానం అవినీతిపరులకు అడ్డాగా మారిందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ బుధవారం ప్రకటనలో ఆరోపించారు. గత 30 ఏళ్లుగా ఆలయంలో తిష్ట వేసిన ఓ ఉన్నత ఉద్యోగి ఆలయ పరిపాలన వ్యవహారాల్లో చేతివాటం ప్రదర్శిస్తు ఆలయ సొమ్ము స్వాహా చేస్తున్నాడని అన్నారు. గత కొద్ది రోజుల క్రితం జరిగిన సరస్వతి పుష్కరాలకు ప్రభుత్వం రూపాయల 35కోట్ల నిధులను మంజూరు చేయగా వాటికి సంబంధించిన పనులలో భారీగా సొమ్ములు పర్సంటేజ్ రూపంలో తీసుకొని ఆలయ అధికారితో పంచుకున్నట్లు తెలిపారు. అలాగే ఆలయంలో ఈమధ్య జరిగిన అర్చక నియామకాల్లో సంబంధిత ఔత్సాహికుల నుండి ఉద్యోగాల పేరిట భారీగా డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. ఆలయానికి సంబంధించిన టెండర్లలో కూడా భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయని అన్నారు. టెండర్లలో అన్ని బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉండగా ఆలయ ప్రాంగణంలో హోటల్‌ల నిర్వహణకు టెండర్లు



నిర్వహించకపోవడం ఏంటని ప్రశ్నించారు. టెండర్లు నిర్వహించకుండానే అక్రమ మార్గంలో ఆలయ అధికారులు రెన్యువల్ చేస్తున్నారన్నారు. ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులలో సీనియర్లను కాదని జూనియర్లకు ప్రమోషన్లు ఏ విధంగా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఆలయ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న సదరు ఉద్యోగిపై దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆలయం ముందు మహాధర్నా చేపడుతామని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి

**-ఆర్‌బిఐ డిజీఎం జగదీష్**

**-మెట్‌పల్లిలో జన సురక్షణ సదస్సు**

*కాళేశ్వరం, ఆగష్టు 6, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని ఆర్‌బిఐ డిజీఎం జగదీష్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మెట్‌పల్లి గ్రామంలో జనసురక్షణ సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌బిఐ డిజీఎం జగదీష్, ఎస్‌బిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎల్‌డిఎం తిరుపతి, యుబిఐ ఆర్‌ఎం, యుబిఐ బ్యాంకు మేనేజర్, ఎస్‌హెచ్‌జి ఏపిఎం, ఎస్‌హెచ్‌జి సీసీలు హాజరై మాట్లాడారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా లేని వారికి జనసురక్ష క్యాంపులో భాగంగా అక్కడికక్కడే ఖాతాను ఓపెన్ చేస్తామని తెలిపారు. అలాగే 18సంవత్సరాల నుంచి 70సంవత్సరాల లోపు ఉన్నవారు సంవత్సరానికి ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన కింద రూ.20 కట్టుకోవాలని, 18సంవత్సరాల నుంచి 50సంవత్సరాల లోపు ఉన్నవారు రూ.436తో బ్యాంకు ఖాతాలో కట్టుకోవాలని, ఏపివై, సుకన్య సమృద్ధి యోజన పథకం, ఎన్‌పిఎస్ వాత్సల్య పథకం, సైబర్ క్రైమ్స్, రీ కేవైసీ గురించి కూడా చాలా క్లుప్తంగా వివరించారు. కార్యక్రమానికి యుబిఐ బీసీ పాయింట్ వారిని కూడా తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఎవరికైతే ఎస్‌ఎస్‌ఎస్ స్కీమ్స్ లేవో వారికి అక్కడికక్కడే ఎన్‌రోల్‌మెంట్ చేయించడం జరిగిందని తెలిపారు. ముత్తారం మహదేవపూర్ ఎస్‌ఎఫ్‌ఎల్ బాలకృష్ణ, రాజేష్, నాగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

*మహాముత్తారం, ఆగష్టు 6, ప్రభాతవార్త*



బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించాలని, పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ తరపున ఢిల్లీలో బుధవారం చేపట్టిన మహాధర్నాలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పాల్గొనడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఢిల్లీ జంతర్‌మంతర్ ధర్నాలో పాల్గొన్న సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, బీసీసెల్ మండల ప్రధాన కార్యదర్శి అట్లెం రమేష్, మల్హర్‌రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య, కాటారం మండలం శంకరాంపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

*కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని చింతకాని గ్రామానికి చెందిన వేల్పుల రామలక్ష్మీ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. మరణించిన రామలక్ష్మీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. వారి వెంట బిఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్, బిఆర్‌ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, నాయకులు పూర వెంకటేశ్వర రావు, మండల లక్ష్మారెడ్డి, ఉప్పు సంతోష్, జక్కు శ్రవణ్, ముల్కలపల్లి శ్రీలక్ష్మీ చౌదరి, వంగల రాజేంద్ర చారి, చీమల వంశీ, కాటారపు రాజమౌళి, చకినాల రాజయ్య, నిడిగొండ చెన్నకేశవ్, వావిళ్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలి

**-నిర్దేశిత సమయానికి పూర్తి చేయకపోతే చర్యలు తప్పవు**

**-పరిశీలించిన దరఖాస్తును భూ భారతి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి**

**-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

*మహాముత్తారం, ఆగష్టు 6, ప్రభాతవార్త*



భూభారతి దరఖాస్తులు విచారణ వేగవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ తెలిపారు.బుధవారం మహాముత్తారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంను కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి భూభారతి దరఖాస్తుల పరిశీలనపై తహసీల్దార్ డి.శ్రీనివాస్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇప్పటి వరకు పరిశీలించిన భూ భారతి దరఖాస్తులను భూ భారతి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని, అప్లోడ్ చేసిన దరఖాస్తుల వివరాల నివేదికను అందజేయాలని ఆదేశించారు. పరిశీలించిన దరఖాస్తుల వివరాలను భూ భారతి పోర్టల్‌లో అప్లోడ్ చేయవలసి ఉంటుందని, కావున ఆలస్యం కాకుండా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని, ప్రభుత్వ ఆదేశం ప్రకారం నిర్దేశిత సమయానికి పూర్తి చేయని తహసీల్దార్‌లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట మహాముత్తారం తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఎఫ్‌పిఓ సంఘాలుగా ప్రాథమిక సహకార సంఘాలు

**-మహాముత్తారం సంఘం ఎఫ్‌పిఓ సంఘంగా**

**సెలెక్ట్ అవడం పట్ల హర్షం**

**-పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్**

*మహాముత్తారం, ఆగష్టు 6, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో 310 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఎఫ్‌పిఓ సంఘాలుగా గుర్తించబడ్డాయని మహాముత్తారం పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. గుఋర్తించబడిన వాటిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 4సంఘాలు ఎఫ్‌పిఓ సంఘాలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నాలుగింటిలో మహాముత్తారం సంఘం ఎఫ్‌పిఓ సంఘంగా సెలెక్ట్ అవడం పట్ల పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ హర్షం వ్యక్తం చేశారు. సంఘంలోని సభ్యులు ఇది వరకు సంఘంలో సభ్యత్వం పొందిన సభ్యులే సభ్యత్వం పొందవలసి ఉన్నందున ఒక్కో సభ్యుడు కనీసం రూ.1500లు చెల్లించి ఎఫ్‌పిఓలో సభ్యునిగా చేరాలని చైర్మన్ సోమ శాంతకుమార్ కోరారు.

## క్రైస్తవ మతం నుండి హిందూ మతంలోకి చేరిక

*మహాముత్తారం, ఆగష్టు 6, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన కోడూరు భీమయ్య కుటుంబం దాదాపు 15 సంవత్సరాలు క్రైస్తవ మతంలో కొనసాగారు. హిందూ కుటుంబంలో పుట్టి హిందూ దేవుళ్లను వదులుకోలేక ఆ కుటుంబం తిరిగి హిందూమతంలోకి చేరింది. బుధవారం మండల కేంద్రానికి చెందిన కొంతమంది హిందూ మత యువకులు వారికి ఆంజనేయస్వామి ఫోటో బహూకరిస్తూ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. ప్రజల అమాయకత్వాన్ని అనారోగ్యాన్ని ఆసరాకే తీసుకొని కొంతమంది క్రైస్తవాన్ని వ్యాప్తి చేయాలని చూస్తున్నారని, ఎవరు కూడా అలాంటి మాయమాటలకు లొంగకుండా అందరూ హిందూ మతాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. కోడూరి భీమయ్య హిందూ మతాన్ని వదిలి క్రైస్తవంలో చేరి అష్ట కష్టాలు పడ్డాడని, అందుకే ఎవరు కూడా హిందూ మతాన్ని వదిలిపెట్టకుండా స్వమత అభిమానాన్ని పాటించాలని తెలియజేశారు. కార్యక్రమంలో హిందూ ధర్మ యువకులు మారగోని రాజేష్, కోడూరి సతీష్(కిక్), ఏలేశ్వరం గోపి, వేముల వెంకటేష్, శివానంద చారి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స నిమిత్తం ఆర్థిక చేయూత

*కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త*

కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన వీరగోని కిరణ్ గౌడ్ గత పది రోజుల క్రితం యాక్సిడెంట్ అవడం వల్ల హైదరాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వారికి ఆర్థికంగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తోటి స్నేహితులు, పెద్దలు ఆర్థిక సహాయం క్రింద 1,30,000/- రూపాయలు జమ చేసి బుధవారం హైదరాబాద్ హాస్పిటల్‌కి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వీరగోని కిరణ్ గౌడ్ కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధు

*కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని బిఎల్‌ఎం గార్డెన్‌లో బుధవారం బిఆర్‌ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సంతోషం శ్రీనివాస్ రెడ్డి కూతురు సంయుక్త రెడ్డి- భానుతేజ రెడ్డిల వివాహ వేడుకకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్, బిఆర్‌ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, నాయకులు పూర వెంకటేశ్వర రావు, మండల లక్ష్మారెడ్డి, ఉప్పు సంతోష్, జక్కు శ్రవణ్, ముల్కలపల్లి శ్రీలక్ష్మీ చౌదరి, వంగల రాజేంద్ర చారి, చీమల వంశీ, కాటారపు రాజమౌళి, చకినాల రాజయ్య, నిడిగొండ చెన్నకేశవ్, వావిళ్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ కు ఉప్పల్ కి ప్రత్యేక బస్సులు

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*ఆగస్టు 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్తేదీ 8.8.2025 రోజున వరలక్ష్మీ వ్రతం,తేదీ 9. 8. 2025 రోజున రాఖీ పండుగ సందర్భంగా వరంగల్ రీజియన్ లోని 9 డిపోల నుండి ఉప్పల్ కు అదనపు బస్సులు నడపడం జరుగుతుంది అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా నడిపే అదనపు బస్సుల వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ నుండి హనుమకొండకు ఏడవ తారీఖున 70 బస్సులు, ఎనిమిదో తారీఖున 130 బస్సులు, 9వ తారీఖున 105 బస్సులు హనుమకొండ నుండి ఉప్పల్ పదో తారీఖున బస్సులు , 11 వ తారీఖున 130 బస్సులు నడపబడును. ఈ సందర్భంగా హన్మకొండ బస్ స్టేషన్ మరియు ఉప్పల్ పాయింట్లలో 24 గంటలు ఆఫీసర్లు మరియు సిబ్బంది ప్రయాణికుల రద్దీని పర్యవేక్షించడానికి ప్రత్యేక విధులు నిర్వహించడం జరుగుతుంది . ప్రయాణికుల సౌకర్యార్థం ఉప్పల్ నందు టెంట్లు, తాగునీటి సదుపాయం, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగింది .అంతేకాకుండా వరంగల్ రీజియన్ లోని 9 డిపోల పరిధిలోని బస్ స్టేషన్ల నుండి వివిధ ప్రాంతాల ప్రయాణికుల రద్దీని అనుసరించి అదనపు బస్సులు నడపడం జరుగుతుంది, మరియు 24 గంటలు ఆఫీసర్లు సిబ్బంది ప్రయాణికుల రద్దీని పర్యవేక్షించే విధులు నిర్వహిస్తారు అని అన్నారు. రాఖీ పండుగ అనేది అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళ మధ్య



అనుబంధాన్ని బలోపేతం చేసే పండుగ. ఈ రోజున, సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి, అతని క్షేమాన్ని కోరుకుంటుంది. బదులుగా, సోదరుడు తన సోదరికి రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేస్తాడు. ఇది ప్రేమ, రక్షణ మరియు సోదరభావానికి ప్రతీక అయిన పండుగ. ఈ సందర్భంగా వరంగల్ రీజియన్ పరిధిలోని ప్రయాణిక సోదర సోదరీమణులంతా వారి రాఖీ పండుగ ప్రయాణాన్నిఆర్టీసీ బస్సులలోనే కొనసాగించాలని,సురక్షిత మరియు ఆనందకర ప్రయాణ అనుభూతిని పొందగలరని ఆశిస్తూనట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

*ప్రభాతవార్త సుబేదారి:*

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే గారు అన్నారు, బుధవారం రోజున హనుమకొండ లోని గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హై స్కూల్ (గర్ల్స్), జులైవాడ లో జరిగిరి లీగల్ అవేర్నెస్ ప్రొగ్రమ్మె లో ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో వారు రాణించుటకు కృషి చేయాలని, అందుకు తగినట్లుగా ప్రభుత్వం కస్తూర్బా గాంధి బాలికా విద్యాలయాలు, సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసాయని వారు ఏ రంగమైతే కోరుకుంటారో ఆ రంగంలో అభివృద్ధి చెందుటకు తల్లి తండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా బాల్యవివాహాల నిరోధించడానికి న్యాయ విభాగం నుండి ఆశ యూనిట్ ఏర్పండిందని దానిద్వారా బాల్య వివాహాల నిరోధక చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహనా కల్పిస్తున్నట్టు తెలిపారు. 18



సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం నేరమని, అందుకు సహకరించిన వారు చట్టం ప్రకారం శిక్షార్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనిట్ మెంబెర్ పి. శ్రీనివాస్ గారు, సిడబ్ల్యుసి మెంబెర్ కే.దామోదర్ గారు, హెచ్. ఏం. ఎల్ రమాదేవి గారు మరియు పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు

## పింగిళి కళాశాలలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



*ప్రభాత వార్త విద్యా విభాగం*

హన్మకొండ ఆగష్టు 6:స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ ,పీ జీ కళాశాల, వడ్డేపల్లి, లో గురువారం నాడుతెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతినికళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమోళి అధ్యక్షతన ఘనంగా జరుపుకోవడం జరిగింది. జయశంకర్ సార్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ సిద్ధాంతకర్తగా తెలంగాణ రాష్ట్ర అవతరణలో దిశానిర్దేశం చేశారనీ,నీళ్లు,నిధులు,నియామకాలకోసం వారు తెలంగాణ ప్రజలను చైతన్యపరచారనీ వారి సేవలను కొనియాడుతూ వారిని స్మరించుకుంటూ వారికి జోహార్లు, నివాళులు అర్పించారు.కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగువిభాగాధిపతి ఎస్. మధు,అధ్యాపకులు డా.లక్ష్మీ ్మకాంతం,రత్నమాల, ప్రొ. సునీత,డా. యుగంధర్ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జీవిత విశేషాలను,తెలంగాణ కోసం వారు చేసిన కృషిని సభలో ప్రసంగిస్తూ ఆచార్య జయశంకర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాసపోటీలో సంపూర్ణ, ఐశ్వర్య, సన, తైసిన్ ,మోనిక బహుమతులు పొందారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ దేవనూర్ పాఠశాల సందర్శించిన డి ఈ ఓ

*(ప్రభాత వార్త)ఆగష్టు 6 ధర్మసాగర్:*



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జడ్పీహెచ్ఎస్ దేవునూర్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి బుధవారం సందర్శించారు. ఎఫ్ ఎల్ ఎన్ రికార్డులు పరిశీలించారు.తరగతిలో విద్యాబోధన సరళని పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన స్థాయి పరీక్షించి నోట్ బుక్స్ ను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి తరగతి గదిలో పరిశీలించిన విషయాల గురించి సూచనలు చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనపై సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. ఇంకా వినూత్న పద్ధతిలో పాఠశాలను నిర్వహించాలని సూచించారు.విద్యాభివృద్ధి కార్యక్రమాలు తీరును సమీక్షించి విద్యార్థులకు చదవడం రాయడం విషయావగాహన అయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునందను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.ఈ సందర్శనలో సెక్టొరియల్ అధికారి మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ఆకుల రాజేందర్

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా టీ ఎన్ జి ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని టీ ఎన్ జి ఓస్ భవన్ లో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఉద్యోగులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఓపికగా దాదాపు రెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఇప్పటివరకు సమస్యలు పరిష్కారం కాలేదని కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ నాయకత్వంలో ఆగస్టు పదిహేను తరువాత సమస్యల పరిష్కారం కొరకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర సంఘం తీసుకునే కార్యాచరణ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికేల రాజేష్,గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘం నేతలు రాము నాయక్,సారంగపాణి,జిల్లా నేతలు చీకటి శ్రీనివాస్,సలీం, సురేష్, రాజేష్ ఖన్నా,రామ్ ప్రసాద్,రాజీవ్, అనూప్, పైడి రాజు,గౌతం,శ్యామ్,మెహబూబ్,హమీద్, నిఖిల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ సెలక్షన్స్

*ప్రభాతవార్తా సుబేదారి:*

ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మరియు క్రీడాభిమానులకు తెలియజేయునది ఏమనగా దివి 23 /8/ 2025 నుండి 24/ 8 /2025 వరకు కొమురం భీం జిల్లాలోని గోలేటి టౌన్షిప్ నందు రాష్ట్ర స్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారు కావున మన ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారుల ఎంపిక దివి 10 /8/2025 రోజున జేఎన్ఎస్ గ్రౌండ్స్ యందు నిర్వహించబడుతున్నది కావున ఆసక్తి కలిగిన క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు హాజరు కావలసిందిగా తెలియజేయుచున్నాము క్రీడాకారులు మాత్రము దివి 10/8/2025 రోజుల ఉదయం 9 గంటలకు ప్రధాన కార్యదర్శి బేరే వీరన్నకి రిపోర్ట్ చేయవలసినదిగా ప్రకటనలో తెలియజేశారు

## కేజీబీవీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*(ప్రభాతవార్త) ఆగస్టు 6 ధర్మసాగర్:*



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామ పరిధిలోగల కేజీబీవీ ధర్మసాగర్ పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తరగతి గది బోధనను వంట గదిని పిల్లలకు ఆహారం అందించే మెనూ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు , హెల్త్ కార్డ్స్ ను పరిశీలించి ప్రతి నెల హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త గా ఉండాలని సూచించారు.అనంతరం పిల్లల మూల్యాంకన పత్రాలను పరిశీలించి విద్యార్థుల లో విద్యా అభ్యసన సామర్థ్యాలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల రెవెన్యూ అధికారి జి సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ డిఇఓ వాసంతి పాల్గొన్నారు.

## ఏకశిలా పార్కులో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఘన నివాళి

*ఆగస్టు 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 92 వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కులోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రొఫెసర్ గా ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయ్, హనుమకొండ తహశీల్దార్ రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ కుటుంబ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# అజాగ్రత్తగా ఉంటే... ముంచేస్తారు...

## సైబర్ క్రైమ్ డిఎస్ పి లక్ష్మీనారాయణ



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 6 ప్రభాతవార్త** సైబర్ మోసల పట్లఅజాగ్రత్తగా ఉంటే నిలువునా ముంచేస్తారని సైబర్ క్రైమ్ డి ఎస్ పి లక్ష్మీ మ్నారాయణ అన్నారుఆయన సైబర్ జాగారుకత దివాస్ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ ఆడిటోరియంలో ప్రగతి కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో పలు సూచనలు ఇచ్చారు,ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా విద్యావంతులే సైబర్ నేరగాళ్ల బారిన పడి అనేకమోసాలకుగురవుతున్నారని వారి బారిన పడకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడమే ఉత్తమ మార్గం అనిఅన్నారు,కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చదువుకున్న విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరాల్లో ఉన్న ప్రజలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని దీంతోసైబర్ మోసాలు నిరోధించవచ్చునని, సైబర్ నేరగాళ్ల ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని కళాశాల యువతకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన పీఎం కిసాన్ యోజన అంటూ ఏపీకే ఫైల్స్ వాట్సప్ లో ఫార్వర్డ్ చేస్తున్నారని,ఈ ఏపీకే ఫైల్ ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుందని, జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.మన ఆశ, అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని, డబ్బులు ఎవ్వరు ఉరికే ఇవ్వరు అనే విషయాన్నీ ప్రజలు గ్రహించాలని అన్నారు. అలాగే బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏదైనా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దు ఆని అలాంటి వారు ఓటీపి అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం ఇవ్వాలన్నారు,ఈ కార్యక్రమ లో నల్లగొండ డీఎస్ పి శివరాం రెడ్డి సైబర్ క్రైమ్ ఎస్.ఐ విష్ణు,టు టౌన్ ఎస్.ఐ సైదులు, సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ రియాజ్,కానిస్టేబుల్ మోక్షి డ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా ఉన్న అర్బన్ కాలనీ

# మురికి కాలువలు స్థానిక సమస్యల పరిశీలన

*నల్గొండ టౌన్ ఆగస్టు 06, ప్రభాత వార్త:*

నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో మురికి కాలువల నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో రోడ్ల వెంట మురికి నీరు పారుతూ అస్తవ్యస్తంగా తయారైందని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. బుధవారం సిపిఎం 11వ వార్డు శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిశీలనలో భాగంగా బుధవారం అర్బన్ కాలనీలో సిపిఎం బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. కాలనీకి ప్రధాన కేంద్రంగా ఉన్న గ్రౌండ్ వినాయక మండపం పక్కన నిర్మించిన మురికి కాలువ



మురికి నీరు ఎటు పోకుండా నిలువ ఉండి దోమలు పెరిగి అక్కడి ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. త్వరలో జరగబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలంతా అక్కడికి వస్తారని దాని దృష్టిలో పెట్టుకొని మురికి కాలువ సరిచేసి నీరు తూర్పు వైపు ప్రవహించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మసీదు వెనుక భాగం ఉన్న మోరి పడమర వైపు రోడ్డు లేకున్నా రోడ్డు నిర్మించిన సందర్భంలో అటువైపు నీళ్ల మళ్లించారని ప్రస్తుతం అక్కడ ఇండ్ల నిర్మాణం జరుగుతున్నందున మురికి కాలువ కు కట్ట వేయడంతో రోడ్డు మీద మురికి నీరు నిలిచిపోయి దోమలు విపరీతంగా పెరిగాయని అన్నారు. అక్కడ నుంచి తూర్పు వైపు నీరు ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలో బోర్ వాటర్ గేట్ వాల్ లోకి మురికి నీరు చేరుతుందని దాని ద్వారా నీరు కలుషితమై కాలనీ ప్రజలంతా తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మున్సిపల్ అధికారులు అర్బన్ కాలనీ సందర్శించి అవసరమైన అన్నిచోట్ల మురికి కాలువలు నిర్మించాలని గ్రౌండ్ చెత్త చెదారంతో నిండిపోయిందని అది శుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండంపల్లి సరోజ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, శాఖ సభ్యులు దండంపల్లి మారయ్య, పల్లె నగేష్, పామనగుండ్ల రాజు, కాలనీవాసులు ముచ్చర్ల విజయ్, దాసరి ప్రశాంత్, గడిగల సత్తెమ్మ, ముగుదాల లింగమ్మ, శరత్, కళ్యాణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డలకు తల్లిపాలే శ్రేయస్కరం

*చిట్యాల రూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త :*



నవజాత శిశువులకు తల్లిపాలు శ్రేష్ఠమైనవని ఏఎన్ఎంలు అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని చిట్యాల మండలంలోని గుండ్రాపల్లి, వెలిమినేడు, చిన్నకాపర్తి, బోయగుబ్బ, వట్టిమర్తి, ఉరుమడ్ల గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు తల్లిపాలు ఇవ్వడంపై కలిగే ప్రయోజనాలను తల్లులు, గర్భిణి, బాలింతలకు వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసవమైన గంటలోపే బాలింత తనకు పుట్టిన పసిపాపకు ముర్రుపాలు తప్పనిసరిగా తాగించాలని, అప్పుడే బిడ్డకు రోగనిరోధక శక్తి పెరిగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. శిశువుకు మాంసకృత్తులు, కొవ్వులు, పిండి పదార్థాలు, ద్రవాలన్నీ తల్లి ముర్రుపాల ద్వారానే అందుతాయని తెలిపారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలని, ఏడో నెల నుండి అనుబంధ పోషకాహారంతోపాటు రెండేళ్ల వరకు పాలు ఇవ్వాలని సూచించారు. దీంతో శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధులు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తల్లిపాలు అమృతంతో సమానం అని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్లు కోరారు. అంగన్వాడీ ద్వారా ప్రభుత్వం అందించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను వివిధ ఆకృతులలో ప్రదర్శించారు. పలుగ్రామాల్లో అవగాహన ర్యాలీలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో సూపర్వైజర్ సునీత, ఏఎన్ఎంలు సరస్వతి, సాయివాణి, మల్లీశ్వరి, హేమలత, శ్రీలత, నాగమణి, శాంత, నాగరాణి, విజయ, స్వరాజ్యం, అంగన్వాడీ టీచర్లు లక్ష్ మ్మ్మ, జంగమ్మ, ఇందిర, కళమ్మ, రేణుక, అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి మ్మ, నాగేంద్రమ్మ, విజయలక్ష్మి మ్మ, లింగమ్మ, హేమలత, సైదమ్మ, నవనీత, ధనమ్మ, ఇందిర, అరుణ, ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్ రెడ్డి, హేమలత, ఉపాధ్యాయులు సరస్వతి, గోపగోని శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పద్మ, పుష్పలత, స్రవంతి, శంకరమ్మ, మంగమ్మ, లక్ష్మీ మ్దేవమ్మ, ఆయాలు నీలమ్మ, జయమ్మ, కవిత, కిష్టమ్మ, లక్ష్ మ్మ్మ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల మరమ్మతుల పనులు పరిశీలన



*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఆగష్టు 07:*

మండల కేంద్రంలోని స్థానిక ప్రైమరీ పాఠశాల శిధిలవస్థకి చేరగా మరమ్మతుల పనులకు అయ్యే ఖర్చులు అంచనా వేశారు డి ఇ నర్సింహా రెడ్డి ఏ ఈ వినయ్ బుధవారం పాఠశాలను సందర్శించి భవనం లోని అన్ని గదులలోఅవసరాలని సంబంధించిన మెటీరియల్ అంచనా వేశారు అదేవిధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వీలు అయినంత త్వరగా మరమ్మతుల పనులని ప్రారంభించాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో మండల విద్య అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మధు ప్రధానోపాధ్యాయురాలు సులోచన రాణి ప్రభాకర్ రెడ్డి సైదిరెడ్డి కాంట్రాక్టర్ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు

# ఘనంగా మహా పూర్ణాహుతి

*కట్టంగూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త,*



లోక కళ్యాణార్థం స్థానిక శ్రీ లక్ష్మీ మ్మ నారాయణ స్వామి వారి ఆలయంలో చేపట్టిన ఏకాదశి మహా యజ్ఞం గత రెండేళ్లుగా నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ద్వితీయ సంవత్సర ఆఖరి ఏకాదశి యజ్ఞం మంగళవారం ముగిసింది. ద్వితీయ వార్షిక యజ్ఞ పరి సమాప్తాన్ని పురస్కరించుకొని బుధవారం ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ, రామడుగు అశ్విన్ శర్మ ఆధ్వర్యంలో పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు. అంతకుముందు లక్ష్మీ మ్నారాయణ స్వామి విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రామడుగు శశిరేఖ కొత్త శోభ, కొంపల్లి మంగమ్మ, కడవేరు కృష్ణవేణి, గుడిపాటి పద్మ, మిట్టపల్లి స్వాతి, ఇల్లందుల మణెమ్మ, చెవుగాని లక్ష్మి మ్మ ఇల్లెందుల సంధ్య, బండారు నాగమణి, మీలా పావని, దోరేపల్లి పద్మ, పోగుల పూలమ్మ, జెల్లా ఇందిరమ్మ, చెరుకు శంకరమ్మ, రెడ్డిపల్లి మనోహర్, వోరుగంటి రమేష్,ఉష దంపతులు, బండారు అరుణ్ జ్యోతి దంపతులు, రెడ్డిపల్లి సైదులు, తప్సీ నవీన్, కాపుగంటి గోపి, కోమటి భాస్కర్, రాపోలు విజయ్ కుమార్ ఉన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**కట్టంగూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త,** కట్టంగూరు మండలం మధ్యన భోజన కార్మికులు బుధవారం వారి సమస్యలను సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ వేతనాల బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ చలో హైదరాబాద్ కమిషనరేట్ ముట్టడి కార్యక్రమాన్ని వెళ్తున్న మధ్యాహ్నం భోజన కార్మికులను ముందస్తుగా అరెస్టు చేయడం సరైనది కాదని సిఐటీయు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులు ఇంకెన్ని రోజులు ఈ నిర్బంధాలు ఇంకా ఎన్ని రోజులు ఇలాంటి నిర్బంధాల తోటి ఉద్యమాలను ఆపలేరని, కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బిల్లులను గ్రీన్ ఛానల్ ద్వారా ఇవ్వాలని, గుడ్లు ప్రభుత్వం సరఫరా చేయాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా వారిని నిర్బంధంగా అరెస్టు చేయించడం మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అరెస్ట్ అయిన వారిలో మధ్యాహ్న భోజన కార్మికులు మాచర్ల యాదమ్మ, కంకణాల శోభ రాణి, కొప్పు మంగమ్మ ఉన్నారు.



# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*దేవరకొండ, ఆగస్టు 06, ప్రభాతవార్త :*

మండలంలోని తాటికోల్ వాగు నుండి అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను బుధవారం పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సిఐ పి. వెంకట్ రెడ్డి తెలిపారు. తాటికోల్ గ్రామానికి చెందిన యజమాని జూలూరు అనిల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చరవాణి ద్వారా స్పందించిన మంత్రి సీతక్క

**రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.**
**లక్నవరం చెరువు కాలువల పూడిక పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు, బుధవారం ఉదయం మంత్రి సీతక్క లక్నవరం ఆయకట్టు పరిధిలో ఉన్న కాలువల గురించి, చరవాణి ద్వారా తెలుసుకున్నారని, కోట కాలువ, రాంపూర్, శ్రీరాంపతీ, రంగాపూర్, నరసింహుల కాలువల పూడిక పనులు ఉంటే, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, రైతులకు కాలువల ద్వారా వరి నాట్లకు, వేసిన నాట్లకు పంటలకు నీరు అందించాలని మంత్రి అన్నారని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. అనంతరం రైతులు లక్నవరం సరస్సు నుండి పంటలకు సాగు నీరు అందించే కోట కాలువ, రాంపూర్ కాలువల పూడిక పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి, ఐ.ఎన్. టి.సి.యు. జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరికాయలు కొట్టి పూడిక పనులను ప్రారంభించారు.ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వెంకట కృష్ణ అన్నారు.కోట కాలువ, రాంపూర్ కాలువలు,సుమారుగా రెండు కలవలు కలిపి ఎనిమిది కిలోమీటర్ల పూడిక పనులను కోసం, సుమారుగా నాలుగు లక్షల వ్యయంతో పనులు చేపడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ అని, దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, లక్నవరం సరస్సు నుండి పంటలకు సాగు నీరు అందించే కోట కాలువల పూడికకు నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్క కి, నిధుల మంజూరు విషయంలో సహకరించిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు సంక్షేమ పార్టీ అని ఇప్పటికే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణాన్ని మాఫీ చేసింది అని, పంటకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12000 రూపాయలు అందిస్తున్నదని, సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించి రైతన్నను ఆదుకుంటున్నదని అన్నారు. రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట కాలువ ఏ.ఈ. హర్షిద్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి, మేడ సైదిరెడ్డి, సామ సమిరెడ్డి, బాలు నాయక్, రేగుల రాజు, ఈక జగ్గారావు, రాంబాబు, లిక్కి సమ్మయ్య, రైతులు అందరూ పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

**ఎంపికైన అభ్యర్థులకు**
**పి ఓచిత్రా మిశ్రా ఐఏఎస్ నియామక పత్రాలు అందజేత,**



**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగష్టు 6 :** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటూర్ నాగారం ఆధ్వర్యంలో గిరిజన భవన్ నందు బుధవారం గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 18 వివిధ ప్రైవేట్ కంపెనీలు హాజరు కాగాప్రైవేటు కంపెనీవారు వివిధ ఉపాధి రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించినారు.ఈ యొక్క జాబ్ మేళలో ములుగు జిల్లా నుండి 357 మరియు ఇతర జిల్లాల నుండి 21 మంది గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కాగా 77 మంది వివిధ కంపెనీలలో ఎంపికై నారు. వీరందరికీ ఉద్యోగ నియామక పత్రాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని చిత్రా మిశ్రా ఐఏఎస్ చేతుల మీదుగా అందజేశారుఎంపిక కాబడిన అభ్యర్థుల కంపెనీల వారీగా వివరాలు. 1.టీం హెచ్ ఆర్ 122. సి టు సి043. హట్టిరో ఫార్మసీఫార్మసీ 4 4. జిఎంఆర్ ఎయిర్పోర్ట్ 105. ఆదర్శ మోటార్స్ 106. మిజమో మీడియా 57. క్యాపిటల్ వింగ్ 7 8.అనిమల్ హెచ్ ఆర్ సొల్యూషన్ 159. విజయ బయో ఫర్టిలైజర్స్ 10ఈ యొక్క ఎంపిక కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు వేతనం నెలకు 15 వేల నుండి 25 వేల వరకు వారి యొక్క అర్హతను బట్టి సంబంధిత కంపెనీ వారు నిర్ణయించడం జరిగింది. ఈకార్య క్రమంలో జె వసంతరావు ఏపీఓ ,పోచం డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ,రాజ్ కుమార్ ఏవో సురేష్ బాబు, ఎస్ ఓ కిషోర్, కొమురం ప్రభాకర్ పిసా మొబిలైజర్ శ్రీనివాస్ మేనేజర్ కొండలరావు జేడియంమరియు సిబ్బంది, జేఆర్పీలు మేకల పాపారావు, సరస్వతి, ఐకెపి ఏపిఎం లు, సిసి లు మరియు వివిధ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నా.రు

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళి



**ప్రభాతవార్త ఏటూరునాగారం ఆగస్టు 6:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణ ముందు గల ఆచార్య జయ శంకర్ విగ్రహానికి నాయకులు కార్యకర్తలు పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు సునీల్ కుమార్ మాట్లాడుతూ...గౌరవ పూజ్యనీయులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర సాధనకు తన మేధో సంపత్తి,శక్తి యుక్తి,మార్గనిర్దేశం చేసి న మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ సాధనలో వారి సేవలు ఎనలేని వని స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాయకులు తుమ్మ.మల్లారెడ్డి పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కూనూరు. అశోక్ గౌడ్ ,తాడూరి.రఘు,సప్పిడి.రామనర్స య్య, కుమ్మరి.చంద్రబాబు, వావిలాల.రాంబాబు, కాళ్ళ.రామకృష్ణ,గండేపల్లి నరసయ్య, ఈసం.స్వరూప, కన్నెబోయిన.రాజు, వావిలాల ముత్తయ్య కొండాయి.చిన్ని, మాదరి.చంద్రమోళి, సమ్మిరెడ్డి,దేపాక.శ్రీరామ్, వావిలాల.కిషోర్, ఏంపెల్లి.రాజు,గోవిందరెడ్డి, జాగటి.లాలు,మరియు తదితరులు పాల్గొన్నా.రు

# పసర లో ఘనంగా పోచమ్మ బోనాలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



పసరలో గ్రామంలో పోచమ్మ బోనాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పసర రామాలయ కమిటీ ఆధ్వర్యంలో, పోచమ్మ ఆలయంలో ఏర్పాట్లు చేయడం జరిగిందని రామాలయ కమిటీ వారు తెలిపారు. సాంప్రదాయ ప్రకారం మొదటి బోనాన్ని విశ్వబ్రాహ్మణులు సమర్పించారు. అనంతరం గ్రామంలో ప్రతీ ఇంటి నుంచి బోనం తయారుచేసుకొని మహిళలు ఆలయానికి తరలివెళ్లారు. వేడుకల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో బోనాలతో, డబ్బులు వైద్యాల తో వైయిద్యాల మధ్య ఆలయానికి వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ వారు, గ్రామ పెద్దలు, అమ్మవారి కృప గ్రామం ఉండాలని, గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని, వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము, బుర్ర సురేందర్ గౌడ్, విశ్వబ్రాహ్మణులు, తుంగతుర్తి రాము, సీతంబ్రభ చారి, మతోజు బ్రహ్మచారి, ముల్కోజ్ శ్రీనివాస చారి, రుద్రోజ్ సత్యనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

# ఊరట్టం రోడ్డుకు ఇప్పట్లో మోక్షం లేనట్లేనా,,?

**ఊరట్టం నుంచి కొత్తూరు దాక రోడ్డులేక భక్తులు అవస్థలు,**
**ఎన్నో ఏండ్లుగ మట్టి రోడ్డును దిక్కయింది,**
**ఎవరు పట్టించుకోక గాలికి వదిలేసెను,,**
**ఇప్పటికైన ఈరోడ్డు అభివృద్ధి పై దృష్టి పెట్టేనా?**



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 06** మహాజాతరకు భక్తులు వచ్చేందుకు రోడ్లను అభివృద్ధి చేయల్సిన అవసరం ఎంతైన ఉంది. కాని మేడారం సమీపంలోని ఊరట్టం నుంచి కొత్తురు దాక అడవి మార్గం ఎన్నో ఏండ్లుగా అభివృద్ధి చేయలేదు. తుపాకుల గూడెం,కొత్తురు, ఐలాపురం మీదుగా గోదావరి అవతల గ్రామాల ప్రజలు వాహనాలు, ఎడ్లబండ్ల ద్వార ఊరట్టానికి చేరుకుంటారు, గుంతలు పడి మట్టిరోడ్డు అద్వాన్నంగా మారిందంటున్నారు ఎన్నో ఏండ్లుగ ఈరోడ్డును పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని ఆరోపనలు వస్తున్నాయి. వేలాదిమంది భక్తులు ఈ అడవిరోడ్డు నుంచె ఊరట్టానికి చేరుకుంటారు, ఇక్కడ జంపన్నవాగులో స్నానాలు చేసి కాలినడకన గద్దెలకు చేరుకుని దేవతలకు మొక్కులు సమర్పించు కుంటారు. ఈ రోడ్డును ఎవరుపట్టికోలేదు. అటవీశాఖ అధికారులు కూడ ఏమాత్రం పనులు చేయనీయకుండా అడ్డు పడుతున్నారనె ఆరోపనలు వస్తున్నాయి. మహజాతర సమీస్తున్నది. అధికారుల్లో ఏమాత్రం పట్టింపులేకుండా పోయిందనె విమర్సలు వస్తున్నాయి. అడవిదారుల నుంచి ఎడ్లబండ్లుగాని,వాహనాల ద్వారగాని వేలాది మందిభక్తులు దేవతల దర్సనానికి చేరుకుంటారు. గతంలో కూడరోడ్డు అభివృద్ధికోసం ప్రభుత్వం పనులు చేయించు తుండగా అటవీశాఖ అధికారులు అడ్డుకుని పనులు ఆపినారు. ఇప్పటివరకు కూడ ఆరోడ్డు అలాగే పనులు లేకుండా మట్టిరోడ్డుగానే మిగిలిపోయింది. ఆదివాసి గ్రామాల ప్రజలే కాకుండా, మహజాతరకు, మినిజాతరకు కూడభక్తులు ఊరట్టానికి చేరుకుంటారు. ఇక్కడజంపన్నవాగులో స్నానాలు చేసి కాలినడకన గద్దెలకు చేరుకుని దేవతలకు మొక్కులు సమర్పించు కుంటారు. మహజాతర ఇంకా4 నెలల సమయం ఉంది. ఇప్పిటికైనా రోడ్డును పట్టించుకుంటారని ఎదురుచూస్తున్నారు. ఐటి డి ఏ ద్వారగాని, సంబందిత శాఖ ద్వారగాని రోడ్డుచిరకాలం ఉండేవిధంగా మంత్రిచొరవ చూపాలని కోరుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

**శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**చిట్యాల రూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త :** ప్రభుత్వం మంజూరు చేస్తున్న సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు ఆపదలో వరంలా మారిందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.చిట్యాల మండలం లోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పంతంగి రామచంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఈ ఆసుపత్రిలో చికిత్స పొంది సంబంధిత పత్రాలతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం నుండి మంజూరైన రూ.17,500 విలువైన చెక్కును బుధవారం ఆగ్రామంలోని తన నివాసంలో చైర్మన్ లబ్ధిదారుడికి అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పారీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, మర్రి రమేష్, కురుపటి లింగయ్య పాకాల దినేష్, ఉయ్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు .



# స్వరాష్ట్ర సాధనలో జీవితాన్ని త్యాగం చేసిన ఆచార్య జయశంకర్

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లాలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



స్వరాష్ట్ర సాధనలో జీవితాన్ని త్యాగం చేసిన ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఆచాజ్యయశంకర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, ఆలోచనలు నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన త్యాగనిరతిని కొనియాడారు . ఆచార్య జయశంకర్ సేవలు నేటి తరానికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు. స్వరాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుని ఆశయాలు సాధనకు మనమంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ౣ, కలెక్టరేట్ ఏఓ మురళీధర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిజిగాడి గూడు.. నైపుణ్యం చూడు

**-తుమ్మకొమ్మల ఉయ్యాల.. గిజిగాడి ఉయ్యాల గూడు**

చిన్నగూడూరు,ఆగస్టు6,ప్రభాతవార్త:



మానవుల సృష్టిని మించి మరెన్నో అద్భుతాలు ప్రపంచంలో చూస్తుంటాం. ఈత చెట్లు, తుమ్మ చెట్లకు తలక్రిందులుగా వేలాడుతూ ఎంతో కళానైపుణ్యంతో పక్షి గూళ్లను చూస్తూ ఉంటాం. గీజిగాడు అను పక్షులు తన గూడును నిర్మించినంత నైపుణ్యత మానవుడు కూడా నిర్మించలేడనేది వాస్తవం. గడ్డిపోచలను ఉపయోగించి వేలాడుతూ గుండ్రంగా గదిగా ఉండు గుళ్లను నిర్మించుకొని తమను శత్రువుల నుండి రక్షించుకుంటాయి. బుధవారం చిన్నగూడూరు మండల కేంద్రంలోని ఆకేరువాగు ఒడ్డున తుమ్మచెట్టు కొమ్మలకు ఈ గిజిగాడు గూడులు కనిపించింది తుమ్మ చెట్టు ఉయ్యాల నీ గూడు రా గీజిగాడ నీకు సాటి లేరు ఈ కళా నైపుణ్యంలో..

## గత 10ఏండ్లలో బిఆర్ఎస్ రైతులకు పనిముట్లు అందించలేదు..

**-యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్**

**-రైతు సోదరులకు శుభవార్త చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**-రైతులకు అందుబాటులో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు**

**-రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాలని పిలుపు**

కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త



రైతు సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాలని యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్ తెలిపారు. ఈ మేరకు మహాదేవపూర్ వ్యవసాయ శాఖ కాటారం సబ్ డివిజన్‌కి 63లక్షలతో వ్యవసాయ యాంత్రికరణలో సబ్సిడీపై 722 వ్యవసాయ పనిముట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం గత ప్రభుత్వ ఏర్పాటైన నుండి 10 సంవత్సరాలలో రైతులకు సబ్సిడీ పై ఎటువంటి పనిముట్లు అందించలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు శుభవార్త తెలుపుతూ ,ఇందులో 484 స్ప్రేయర్లు, 136 తైవాన్ స్ప్రేయర్లు 36, కల్టివేటర్లు 28 రోటవేటర్లు, 6సీడ్ కామ్ ఫెర్టిలైజర్ డ్రిల్స్, 8 బ్రెష్ కట్టర్లు, 8 పవర్ టిల్లర్లు, 4 పవర్ విడర్లు, 9వారి గడ్డి కట్టే మిషన్లు,మరియు సబ్సిడీపై పనిముట్లను అందించాలని నిర్ణయించుకుందన్నారు. కావున రైతు సోదరులు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మీ క్లస్టర్ ఏఈఓలను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకొని పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకోనీ ఇట్టి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాలి తెలియజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి కిరణ్, బానోతు రాజు నాయక్, సంపత్ రెడ్డి, మారగోని శ్రావణ్, ఎండి బషీర్ ఖాన్, పల్లె శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపీడిఓ అడ్డూరి బాబు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చినాల బ్రహ్మయ్య, రెవెన్యూ, మండల పరిషత్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పశువుల పాక నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

దుగ్గొండి, ఆగష్టు 6, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో మంజూరి అయిన పశువుల పాక నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని డీఆర్డీవో కౌసల్య దేవి అన్నారు. మండలంలోని చాపలబండ, అడవిరంగపురం గ్రామాల్లో బుదవారం నర్సరీ నిర్వాహణ హార్టికల్చర్ మామిడితోటల పెంపకంను పరిశీలించారు. ఆయిల్‌ఫామ్‌తోటలను చూశారు. దుగ్గొండి మండల సమాఖ్య కార్యాలయంలో పుట్టగొడుగుల పెంపకం శిక్షణ కార్యక్రమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అరుందతి, ఏపీడి రేణుకదేవి, డీపిఎం సుజాత, ఏపీవో శ్రీనివాస్, ఈసీ రాజు, సీఏలు రాజు, భద్రునాయక్, పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి, ఫీల్డ్ అసిస్టెంట్లు సుమలత, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పీసీసీ సభ్యులు పెండెం

నర్సంపేట, ఆగష్టు 6, ప్రభాతవార్త

సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటీసీ సభ్యులు బూర ఆగయ్య గౌడ్ పెద్ద కుమారుడు బుదవారం ఉదయం భూపతిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా పిసిసి సభ్యులు పెండెం రామానంద్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భరత్ రెడ్డి, సామల ప్రశాంత్, వీరన్న, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అథ్లెటిక్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన కెఎస్ఆర్ స్కూల్ విద్యార్థి

నర్సంపేట, ఆగష్టు 6, ప్రభాతవార్త



పట్టణంలోని కెఎస్ఆర్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న గట్టి శశివర్ధన్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీకి ఎంపికయ్యాడు. మినీ స్టేడియంలో అండర్ ఎనిమిది సంవత్సరముల విభాగంలో 60 మీటర్ల పరుగు పందెం జిల్లా స్థాయిలో నిర్వహించగా ఈ పోటీలో గెలుపొంది జనగామలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాఠశాల చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి కరస్పాండెంట్ స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ రాకేష్ రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైన విద్యార్థి గట్టి శశివర్ధన్ను పి ఈ టి భూక్యచందులాల్, కోచ్ జిల్లెల్ల శ్రీశైలం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో మహిళల నిరసన

**-రేగులగూడెం జీపిలో ఆందోళనకు దిగిన మహిళలు**

**-నెల రోజులుగా మురికినీరు వస్తున్న అధికారులకు పట్టదా..!**

**-నీటి సమస్య పరిష్కారం చేయని నాయకులెందుకంటు ఆగ్రహం**

కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త

మా సమస్యను తీర్చరా అంటూ ఖాళీ బిందెలతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహిళలు నిరసన చేపట్టిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీలో బుధవారం ఉదయం ఆందోళన చేపట్టారు. గత నెల రోజులుగా మురికి నీరు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. నీటి సమస్యలను పరిష్కారం చేయని నాయకులు ఎందుకు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.



# ఇందిరమ్మ పేరుతో ఇసుక, మట్టి, దోపిడీ

## సోద్యం చూస్తున్న అధికారులు

ప్రభాతవార్త ఎల్కతుర్తి




మండలంలోని వివిధ గ్రామాలలో నున్న ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో జోరుగా ఇసుక మట్టి దందా చేస్తున్నట్లుగ్రామస్తులు తెలుపగా వారి ఆగడాలను పట్టించుకోనే నాదులు లేరనీ దీనినే అదనుగా చేస్తున్న కొంత మంది గుత్తేదారులు ఏకంగా యజానులు చెరువులపై కన్నేసి విచ్చలవిడిగా తోడేస్తున్నారు రాత్రి వేళలో జె సి పి ల ద్వారా మట్టిని తోడి సొంత అవసరాలకు వాడు కొని దందా చేయడం వల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలియజేశారు కోతుల నడుమ తిమ్మాపూర్, కేశపూర్ తది తర గ్రామాల్లో రాత్రి వేళలో గ్రామాలలో జెసిబి ల ద్వారా మట్టిని అమ్ముకొని లక్షలు కుదబెట్టుకుంట్టున్నారు ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టు చున్నారని తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని చేరువులను కాపాడాలని ఈ సందర్భంగా ప్రజలు పత్రికకు వివరించారు అదేవిధంగా వేరే మండలము నుండ్డి ఇసుక దందా అనగా జమ్మికుంట.వినవంక మండలలా నుండి ఎలుకతు ర్తి లో తదితరు గ్రామాలలో చేర్చుకొని ఒక్కొక్క ఇసుకకు 6000 నుండి 7000 వరకు దండు కుంటున్నట్లు ప్రజలు తెలిపారు ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్లకు కనీసం నెంబర్ ప్లేట్లు గాని లేకపోవడం విడ్డూరం ఉదయము మూడు గంటల నుండి 4 గంటల వరకు జమ్మికుంట నుండి మండల కేంద్రానికి వచ్చి విచ్చలవిడిగా వ్యాపారం చేసుకుంటున్నారు వారి యొక్క ట్రాక్టర్ యొక్క స్పీడును చూసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు రాత్రివేళలో ఉదయం రాత్రి విచ్చలవిడిగా ట్రాక్టర్లు ఇసుక లారీలు తో రావడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతు న్నాట్లు గ్రామస్తులు తెలిపారు సంబంధిత అధికారులు తక్షణమే లారీ ట్రాక్టర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు పత్రిక ద్వారా వివరించారు

## ఇంటి ఇంటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజకవర్గం, ఇల్లంద గ్రామ కేంద్రంలో ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమం వర్ధన్నపేట మండల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని గ్రామంలోని బూత్ నెంబర్ 223, 224 లో గడప గడపకూ బిజెపి సందేశాన్ని చేరవేశారు.అనంతరం గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల పట్ల చేస్తున్న మోసాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది.తెలంగాణ ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పి బిజెపికి అండగా నిలవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రబారి గోకే వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, కనుకుంట రంజిత్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు నాంపల్లి యాకన్న, బూత్ అధ్యక్షులు సంతోష్, ఎల్ల స్వామి, బీజేవైఎం మండల నాయకులు పవన్ మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ కు ఘన వీడ్కోలు

భీమదేవరపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త:

ముల్కనూర్ పోలీస్ కు ఘనంగాబదిలీ వీడ్కోలు పోలీస్ సిబ్బంది నిర్వహించారు. ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పరికి వెంకన్న పోలీస్ సేవలలో రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా పథకాలు పొంది, ముల్కనూర్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వెళుతున్న సందర్భంగా స్థానిక ఎస్సై సాయిబాబా తోపాటు పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, రైటర్ మోహన్ బాబు, పోలీస్ సిబ్బంది కలీం, శివ, నీరజ్, చందన, నరేష్, హోంగార్డ్స్ మహేందర్, వీరస్వామి ,సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు



## స్థానిక ఎన్నికలపై బిజెపి కరపత్రం

భీమదేవరపల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త:



స్థానిక ఎన్నికలపై బిజెపి కరపత్రాన్ని ఆవిష్కరించారు. బుధవారం రోజున కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలోమహా సంపర్క్ అభియాన్ లో భాగంగా సహాయకకేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు కొత్తకొండ ఎంపీటీసీ పరిధిలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయమని జోష్యం చెప్పారు. రిజర్వేషన్ల పేరుతో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు కొత్త నాటకానికి తెరమీదకి తెచ్చారని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని అగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం రిజర్వేషన్లు 10 శాతం తొలగించి బీసీ రిజర్వేషన్ వాటా పెంచాలని అన్నారు. అనంతరం ఆవిష్కరించిన కరపత్రాన్ని వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవార్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య ,మెట్టు అశోక్, సిద్ధమల్ల రమేష్, దొంగల వేణు నారాయణ , కంకల సదానందం, పయ్యావుల రాజు బూత్ అధ్యక్షులు జనగాం కుమార్ స్వామి, మహేష్ రెడ్డి తమ్మయ్య జుర్రు అఖిల్ కూల శ్రీనివాస్ ఉప్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సేవా సభ్యులతో సమీక్ష సమావేశం

భూపాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త

భూపాలపల్లి సింగరేణి సేవా సమితి సభ్యుల తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తెలియజేశారు. ఈ సమావేశానికి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మరియు సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి సేవా సమితి స్థితి గతుల పై, వివిధ కోర్సుల శిక్షణ గురించి, రాబోయే రోజుల్లో చేయవలసిన కార్యక్రమాల గురించి జీఎం సేవా అధ్యక్షురాలు సేవా సభ్యులతో చర్చించారు. సేవా సభ్యులు కలిసికట్టుగా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, ఎవరు ఎక్కువ ,తక్కువ అనుకోకుండా అందరూ సమానం అనే భావంతో ముందుకు వెళ్లాలని సింగరేణి మహిళా సోదరీ మణులు, సేవాగుణంతో ముందుకు వెళ్లాలని , మంచి కార్యక్రమాలు నిర్వహించి సింగరేణి వ్యాప్తంగా భూపాలపల్లి ఏరియా ను సేవ సభ్యులు గుర్తింపు తీసుకురావాలని, సేవాఅధ్యక్షరాలు సూచించారు. మరియు సేవా సెక్రెటరీ ని త్వరలోనే నియమించుకుందామని సభ్యులకు సేవా అధ్యక్షురాలు తెలియజేశారు. సీనియర్ పిఓ శ్రవణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ మాదాసి. సతీష్, సేవా కోఆర్డినేటర్ సాయిలీలా మరియు సేవా సభ్యులు, రాజేశ్వరి, పుష్పలత, ఉమా, రుబీనా, అరుణ పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఏం ఈ ఓకార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రభాత వార్త ఎల్కతుర్తి




మండల కేంద్రంలో మద్యాన బోజన కార్మికుల సమస్య లను పరిష్కరించాలని ఏ ఐ టి యు సి సిపిఐ ఆధ్వర్యంలో బుదవారం రోజున వంటల ను నిలిపి వేసి ఎం ఈ ఓ కార్యాలయం ముందు బైఠాయించి ధర్ణలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం ఇవ్వాలని సరైన పద్ధతిలో డబ్బులు జమ కావడం లేదని ఎంఈఓ నిరక్ష ్యం వల్ల జాప్యం జరుగుతుందని ఇన్చార్జి అయిన చదువుల సత్యనారాయణ మార్చి పర్మినెంట్ గా మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ను ప్రభుత్వము ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అన్నారు విద్యాధికారి నిరక్ష ్యం వల్ల విచ్చలవిడిగా ప్రైవేట్ పాఠశాలలు ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుకుంటు న్నారని వారి విషయంలో ఉచిత సలహాలు ఇస్తున్నాడని అంగన్వాడీలో ఉండాల్సిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించు కోవడం విడ్డూరమని అన్నారు పిల్లల ఆధార్ కార్డు కాకుండా పుట్టిన తేది మార్చి సమస్యలకు దారి తీస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షురాలు గడ్డం లలిత మండల కార్యదర్శి నర్రా స్వరూప కార్మికులూ రమ పుష్ప స్వరూప ఉమ జయ విమల కవిత సీపీఐ మండల కార్యదర్శి శనిగరపు రాజకుమార్ కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య అరేపల్లి చంద్రమోళి వివిధ గ్రామాల నుండి వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారు

## బల్దియాలో ఆచార్య కొత్త పెల్లి జయశంకర్ జయంతి వేడుకలు

### జయశంకర్ చిత్రపటానికి పూలమాల సమర్పించిన కమిషనర్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్త పెల్లి జయశంకర్ 92 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా ఇన్చార్జి ఎస్ ఈ,సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్ హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఏ ఓ శివ లింగం జే ఏ ఓ సరిత సూపరిండెంట్ బాకం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఈనెల 11న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా వివిధశాఖల అధికారులతో జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ1నుండి 19సంవత్సరాల వయసుగల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. జిల్లాలో 1,13,888 పిల్లలను టార్గెట్‌గా గుర్తించామని అంగన్‌వాడి పాఠశాలలు, అన్ని విద్యాసంస్థలు, కళాశాలలు, పాఠశాలపిల్లలకు మాత్రలను అందించాలన్నారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమధ్యం, చదువులపట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. సబ్ సెంటర్, పీహెచ్సిలలో మాత్రలు అందుబాటులో ఉన్నాయని, విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసే ఎఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలను వేయాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అర్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళాజాత బృందాలు, మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతీపాఠశాల, కళాశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని లేక లెక్చరర్‌ని నోడల్ ఆఫీసర్‌గా ఎన్నుకోని సంయుక్తంగా పాఠశాలలు, కళాశాలలు ఎన్‌డీడీ కార్యక్రమములో పాల్గొనాలన్నారు. ఎట్టి పరిస్థితులలో మాత్రలు ఇంటికి ఇవ్వరాదని, స్కూల్ గ్రూప్ నుండి తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్ పంపించాలాన్నారు. పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహించి తల్లి దండ్రులకు నట్టల నివారణ కార్యక్రమము గురించి ముందుగానే తెలియజేయాలన్నారు. ఎన్‌డీడీ రోజు పిల్లలు అందరూ హాజరు అయ్యేటట్లు చూడాలని, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, మిషనరీ పాఠశాలల పిల్లలందరిని ఎన్‌డీడీ కార్యక్రమములో పాల్గొనేటట్లు మానటరింగ్ చేయాలన్నారు. ఎన్‌డీడీ కార్యక్రమం తరువాత ఖచ్చితమైన రిపోర్ట్ వైద్యశాఖ కు పంపించాలాన్నారు. అంగన్‌వాడి సెంటర్‌లో చిన్న పిల్లలు ఉంటారు కనుక మాత్రలను (1/2 మాత్ర) నీటిలోగాని, పాలలోగాని కరిగించి మింగించాలని, కార్యక్రమం తరువాత ఖచ్చితమైన రిపోర్ట్ వైద్య సిబ్బందికి అందించాలన్నారు. గ్రామస్థాయిలో ఆ గ్రామన చుట్టూ ప్రక్కల నివాస యోగ్య ప్రదేశాలలోగల ప్రజల అవగాహన కొరకు టామ్ టామ్ చేయించవలెనని, ఎన్‌డీడీ కార్యక్రమం లో ప్రైవేటు పాఠశాల యాజమాన్యుల పాత్రచాలా కీలకమైనదని, ప్రైవేటు యజమానులు తమకు సంబంధించిన పాఠశాలలోని పిల్లలకు ఎన్‌డీడీ కార్యక్రమం రోజున తప్పకుండా మాత్రలు మింగించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయలన్నారు. ఈ సమావేశంలో విద్యా, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, అంగన్వాడీ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## జాతీయ చేనేత దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### - జిల్లా చేనేత జౌళిశాఖ అధికారిని చౌడేశ్వరి

*జనగామ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

ఈనెల 7న గురువారం జనగామ జిల్లాలో జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నందున చేనేత కార్మికులు అందరూ తప్పనిసరిగా ఈ వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా చేనేత జౌళిశాఖ అధికారి చౌడేశ్వరి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ముందుగా ఉదయం 8.30 గంటల నుండి రోడ్లు భవనాలు అతిథి గృహం వద్ద నుండి 9:30గంటల వరకు మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. తదనంతరం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని ఉదయం 9.30గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని, చేనేత కార్మికులందరు ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయాలన్నారు.

## ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరెట్‌లోని కాన్ఫెరెన్స్ హాల్‌లో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అందరికి ఆదర్శప్రాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఓపెన్‌స్కూల్ చదువు ఆపినవారికి ఒకవరం

*జనగామ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

చదువు మధ్యలోఆపిన వారికి ఓపెన్ స్కూల్ ఒకవరం అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఓపెన్ స్కూల్ పోస్టర్‌ని బుధవారం కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్ ఇంటర్ సులభంగా పూర్తి చేయవచ్చున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ఓపెన్ స్కూల్లో 14ప్లస్ వయస్సు ఉన్నవారు ఎస్ఎస్‌సికి, 15ప్లస్ వయస్సు ఉన్నవారు ఇంటర్‌కు అర్హులే అని తెలిపారు. ఓపెన్ స్కూల్ పరీక్షలు సులభంగా ఉంటాయని, విద్యార్థులు పరీక్షకు సిద్ధం కావడానికి తగినంత సమయం లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపన్ స్కూల్ కోఆర్డినేటర్ అనగోని సదానందం, పీడీ డీఆర్‌డీఏ పాల్గొన్నారు.

## పారిశుధ్యంపట్ల ప్రత్యేక దృష్టిసారించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉంటూ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావుతో జిల్లాలో సీజనల్ వ్యాధుల పై సమీక్షించారు. సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే కార్యక్రమాలు చేపడతామని, లోతట్టు ప్రాంతాలలో, నీరు నిల్వఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అంటు వ్యాధులు వ్యాప్తి చెందుతాయని దోమల నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలన్నారు. మున్సిపాలిటీలు, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రధానంగా జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట, లింగాలఘన్పూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి డ్రైడే నిర్వహించాలన్నారు .గ్రామపంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎంలు, ఎస్ఎస్‌జి మెంబర్లు, మల్టీపర్పస్ వర్కర్లు టీంగా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలోని పరిసరాల్లో గల నీటి తొట్లు ,పాత టైర్లు, కొబ్బరి బోండాలు, పూలకుండీలు, ప్లాస్టిక్ బకెట్లు మొదలైన వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. నిల్వఉన్న నీళ్లలో దోమల లార్వాలేకుండా నీళ్లను తొలగించాలన్నారు. పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా గ్రామాలను సందర్శించి ప్రత్యక్షంగా చూడాలన్నారు.

# సిగ్నల్ రాదు... హలో హలో లేదు..!

## - రీచార్జ్ చేసుడే కానీ.. రింగుల సప్పుడు లేదు..



*రఘునాథపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

రీఛార్జి చేసుడే.. కానీ రింగుల సప్పుడు లేదు... లేక లేక టవరేశారు... సిగ్నల్స్ ఇవ్వడం మరిచారు... నాలుగు గ్రామాల్లో సెల్‌ఫోన్ వాడకాలు సేవలలో లేవు. రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం, కుసుంబాయి తండా, జాఫర్‌గూడెం, కుర్చపల్లి, రామన్నగూడెం గ్రామాలలో గతంలో నుండి మండలానికి మారుమూల గ్రామాలుగా పిలువబడే ఈ నాలుగు గ్రామాలలో సెల్‌ఫోన్లు మొదలైనప్పటి నుండి సిగ్నల్స్ చక్కగా రాకపోవడం సెల్‌వాడకాలు అందుబాటులో లేకపోవడం ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి ఎన్నో ఏండ్ల నుండి ఆయా గ్రామాల పరిస్థితి అలానే ఉన్నది. నాలుగు గ్రామాలకు ఎలాంటి నెట్వర్క్ సిగ్నల్స్ రావడం లేదని, సెల్ ఫోన్ల వాడకాలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని తాబేలు నడక నడిచినట్టు నెమ్మది నెమ్మదిగా సంవత్సరాల తరబడి నిర్మించినప్పటికీ సిగ్నల్స్ పాయింట్ ఏర్పాటు చేయక వినియోగంలోకి రాలేదు. ఎన్నిసార్లు నెట్వర్క్ యజమాన్యానికి విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ ఫోన్లో రీఛార్జ్ చేసుకొనుడె కానీ రింగుల సప్పుడు మాత్రం లేవని ఒకవేళ రింగ్ అయినప్పటికీ ప్రాబ్లంతో డాబాలపైకి ఎక్కడం, ఊరికి కిలోమీటర్ దూరం పోయి ఎత్తయిన ప్రదేశాన నిలబడడం అప్పటికి సిగ్నల్స్ రాక హలో హలో హలో అంటూ నెత్తిగోక్కోవడం జుట్టు పీక్కోవడం తప్ప చేసేది ఏమీ లేక, సమాచారాలు అందక విద్యాపరంగా గాని, వైద్యపరంగా గాని విద్యా ర్థులు, గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి దౌర్భాగ్యంతో కొంతమంది విద్యార్థులు స్వగ్రామాలకు రావాలంటే మక్కువ చూపడంలేదని అక్కడ ఉంటే తల్లిదండ్రులకు పిల్లల బాగోగులు తెలియడం లేదని, ఇటువైపు ఎవరైనా బంధువులు రావాలంటే కూడా ఇంత ఆధునిక హంగులతో కూడిన ప్రపంచంలో కూడా మీకు ఇంత అజ్ఞాతంలో ఉంటున్నారని ప్రశ్నిస్తున్నారని మా బాధ ఎవరు పట్టించుకుంటలేరని ఇప్పటికైనా స్పందించి మా నాలుగు గ్రామాలకు నిర్మించబడ్డ నెట్వర్క్ టవర్కు సిగ్నల్స్ ఏర్పాటు చేయించి ఈ గ్రామాల ప్రజల హలో హలో సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధులను ఎన్నో సంవత్సరాల నుండి ఎందరో రాజకీయ పెద్దలను కలిసినప్పటికీ ప్రైవేటు సెల్ఫోన్ సిగ్నల్ టవర్ నిర్మించి సిగ్నల్స్ పెట్టక గాలికి వదిలేసారని, ఈ సెల్ఫోన్ టవర్ సమస్యతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇప్పటికైనా రఘునాథ్‌పల్లి ప్రవేట్ టెలిఫోన్ ఆపరేటర్ యాజమాన్యంతో మాట్లాడి హలోహలో సమస్య నుండి విముక్తి పొందే విధంగా నెట్వర్క్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు సంబంధిత అధికారులను కోరారు.

# శ్రీహరిని విమర్శించే నైతికహక్కు రాజయ్యకు లేదు



*రఘునాథపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ప్రథమస్థానంలో ఉండేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజయ్యకు లేదని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్ అన్నారు. బుధవారం స్థానిక ఏఎస్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కడియం శ్రీహరిని విమర్శించే నైతిక విలువ మీకులేదని మీపై ప్రజలు అగ్రంతో ఉన్నారని తరిమి కొడతారని వారు హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని కాంగ్రెస్ నాయకుల ఇంటి చుట్టూ తిరిగినప్పుడు గాంధీభవన్ ముందు మహిళలు ధర్నాలు చేసిన విషయం మర్చిపోయావా అని అన్నారు. అవినీతి చక్రవర్తి రాజయ్య ఇప్పటికైనా పద్ధతి మార్చుకో లేకపోతే ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని వారు అన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాక స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి వేయికోట్లతో అభివృద్ధి పనులు తెచ్చారని జరిగే అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మానుకోవాలని వారన్నారు. అభివృద్ధికి సలహాలు ఇస్తే బాగుంటది తప్ప విమర్శలు చేస్తే మేము కూడా మీపై విమర్శలు చేసే పరిస్థితి వచ్చిందని వారు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మీరు ఎక్కడైనా అభివృద్ధి చేశారా అభివృద్ధిపై చర్చకు మేం సిద్ధం మేము చేసిన అభివృద్ధి ఏమిటో మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుసని మేము ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి సిద్ధమని వారు అన్నారు. రాజయ్య తీరు బాగాలేదని ప్రజలు అంటున్నారు. రాజయ్య ఎంబడుండే నాయకులు ఎవరికి కూడా ప్రజలలో మంచి పేరు లేదని, కడియం శ్రీహరి కడిగిన బంగారం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, కొయ్యడ ప్రభాకర్, గొరిగి రవి, నామాల బుచ్చయ్య, కడారి రవి, ఎండి భాష్ మియా, ఈశ్వరయ్య, లక్ష్మారెడ్డి, తోటకూరి రమేష్, కొమురెల్లి, మూడు ధర్మ, సిద్దేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే పిల్లలకు వ్యాధి నిరోధకత శక్తి

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

తల్లి పాలతోనే శిశువులకు రోగ నిరోదక శక్తి పెరుగుతుందని పెరుగుతుందని డిప్యూటీ డెమో అనిల్ కుమార్ తెలిపారు. నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి పల్లె దావఖానలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రసవం అయిన గంటలోపు ముర్రుపాలు బిడ్డకు పట్టించాలన్నారు. తల్లిపాల వల్ల బిడ్డకు తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుందన్నారు. ఏడు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటుగా అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. తల్లిపాలు పిల్లల ఎదుగుదలకు, మానసిక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం వలన బాలింతలు బరువు తగ్గుతారు. గర్భాశయం సాధారణ స్థితికి వచ్చి క్యాన్సర్లు రాకుండా ఉంటాయన్నారు. కాబట్టి ప్రతి బిడ్డ తన తల్లిపాలు తాగే హక్కును పొందేలా చూడాలన్నారు. ప్రతి ఏడాది తల్లిపాల ప్రాముఖ్యతపై ఆగస్టు ఒకటో తేదీ నుండి ఏడు వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్.ఈ వసంత కుమారి, ఏ.ఎన్.ఎం సరిత, అంగన్వాడీ టీచర్లు ఎన్. రమాదేవి, సుమత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.






## గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదసున

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ సదస్సులో భాగంగా గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ (పీఆర్ఏ) కార్యక్రమాన్ని మహేశ్వరం గ్రామంలో గత నెల రోజులగా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామంలో జనాభా, గ్రామ ప్రజలు నిర్వహిస్తున్న పనులు, గ్రామంలోని పంటలు, ఆహారపు అలవాట్లు, వివిధ రకముల నేలలు గ్రామ సమస్యలు వంటి పలు అంశాలపై విశ్లేషణ చేశారు. ఈ సదస్సులో డా.విశ్వతేజ, వి.సతీష్, డా.కిషోర్, ఏఈవో అశోక్, ఏఈవో వినేకర్, ఏఈవో సంధ్య, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, వి.రాహుల్, ఎండి. గణేష్, డి.అభిరామ్, ఎస్కె. మక్బుల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ కేంద్రంలో నెల్లుట్ల సుమన్ తెలంగాణ సాంస్కృతిక సారధి టీం ఆధ్వర్యంలో గద్దర్ అన్నకు ఘనమైన నివాళిని అర్పించారు.. గద్దర్ అన్న యాదిలో పాటలు పాడి పూలమాలలు పుష్పాంజలి సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ టీం లీడర్ నెల్లుట్ల సుమన్ మాట్లాడుతూ గద్దర్ అన్న ఒక పొడిచే పొద్దు అని ఆయన త్యాగాలు అజరామరమని ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు.. తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ గద్దర్ అన్న బిడ్డ వెన్నెలక్క ఆదేశాల మేరకు ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల సునీల్, పడిదాం రాజేందర్, గాదెపాక బాబు, బరిగల రవీందర్, మరియు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలి

చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అమీనాబాద్ సహకార సంఘం చైర్మన్ మురహరి రవి అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా స్థానిక సహకార సంఘం ఆవరణంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడితేనే దానికి సార్ధకత ఉంటుందన్నారు. జీవకోటి మనుగడ పర్యావరణం పైనే ఆధారపడి ఉంటున్నందున ప్రతి ఒక్కరు మొక్కలు నాటడాన్ని బాధ్యతగా తీసుకోవాలన్నారు. సొసైటి వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, డైరెక్టర్లు ముస్కు ఐలయ్య, మల్లాడి వీరారెడ్డి, అనుముల రవి, మాదారపు నర్సయ్య, అనుముల యాకాంతం, సొసైటి సిబ్బంది పులి రమేష్, నార్లపురం ఎల్లయ్య, పరికి అశోక్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, ఆగస్టు 6, ప్రభాతవార్త

చిన్నపిల్లలకు టీకాలు, తప్పకుండా వేయించాలని పల్లెదావఖాన డాక్టర్ పృథ్విరాజ్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో బుధవారం టీకాల కార్యక్రమం నిర్వహించారు. 21మంది చిన్నపిల్లలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తే దనుర్వాతం, కోరింతదగ్గు రాదన్నారు. ఈ టీకాలు వేయిస్తే పిల్లల ఎదుగుదల ఉంటుందన్నారు. పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి చిన్నపిల్లలు తప్పిపోకుండా టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామ్మోహన్, ఉపాధ్యాయుడు కనకయ్య, ఏఎన్ఎం బుజ్జమ్మ, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఆశా కార్యకర్తలు రమ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంత ప్రభోద సేవాసమితి హిందు జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు మండలంలో ఎల్లాయిగూడెం గ్రామంలో ఈ నెల 16 నుండి 20 వరకు జరుగనున్నాయి. ఈ మేరకు కమిటీ సభ్యులు అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మహ్మద్ హమీద్‌అలీకి పోలీస్టేషన్‌లో, ఎస్ఐ రాజేష్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో గోపాల్‌రెడ్డి, ఎంపిడివో కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ఓం ప్రకాష్ ఆచారి మాట్లాడుతూ ఈ వేడుకలు ఎంతో పవిత్రమైనవన్నారు. ప్రతి ఒక్కరు ఇందులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, కిరణ్‌ఆచారి, హనుమయ్య, శరత్, కట్టయ్య, పద్మ, నిర్మళ, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో బుధవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బిఆర్ఎస్ బాల్నె వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం బాల్నె వెంకన్న మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆయన చేసిన అభివృద్ధి పనులే నేటికి నిదర్శనమన్నారు. పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



విద్యార్థులు క్రీడల్లో రాణించడం ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యంతో జీవించవచ్చని ఎస్ఐ రఘుపతిరెడ్డి అన్నారు. మంగళవారం ఇప్పల్ తండ గ్రామంలో వాలీబాల్ కోర్టునీ ప్రారంభించి గ్రామంలో ఉన్న యువత తో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత ఆసక్తితో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి కనబరచడం మంచి సంకేతమని , క్రీడలపై ఆసక్తి చూపడం ద్వారా చెడు వ్యసనాలకు దూరం అవుతారని అలాగే , క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో కోట ఉంటుందని తెలిపారు.

## అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట పట్టణ కమిటీ అధ్యక్షులు గాజుల సాంబయ్య అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. నర్సంపేట పట్టణంలోని జయలక్ష్మి మ్ర సెంటర్ ఏరియాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడంపై కులబంధువులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తి, కులబంధువులు బలభద్ర రవీందర్‌నేత, ఆడెపు చంద్రశేఖర్, బంక పరమేష్, ఆడెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువులపై దృష్టి పెట్టాలని ఎస్ఐ రాజేష్‌రెడ్డి అన్నారు. డ్రక్స్ మొబైల్ ఫోన్‌ల వాడకం వల్ల వచ్చే అనర్థాలు వంటి అంశాలపైన స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రక్స్ మొబైల్ ఫోన్‌లు విద్యార్థులు యువకుల జీవితాన్ని పాడుచేస్తాయన్నారు. పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు ఏకాగ్రత పెంచుకొని మేదావులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సమయాన్ని వృదా చేయకుండా చదువులపైన దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సింగరేణి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

*భూపాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉదయం 9 గంటలకు స్థానిక మెయిన్ రోడ్ లో గల జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ప్రారంభించారని ఏరియా అధికార అధికార ప్రతినిధి (పర్సనల్ మేనేజర్) కావూరి మారుతి తెలియజేశారు. తదుపరి జీఎం ఆఫీస్ ఆవరణలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేశారు. తర్వాత భూపాలపల్లి ఏరియాలోని అన్ని స్కూళ్లలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి మరియు ద్వితీయ బహుమతులను అన్ని స్కూలు పిల్లలకు జీఎం చేతుల మీదుగా అందజేయడం జరిగింది. తదుపరి జీఎం మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలోనూ



అంతముందు నాన్ ముల్కీ ఉద్యమంలోనూ సాంబార్ ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు. ఆయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఎనలేని కృషి చేశారు. తెలంగాణలో భూపాలపల్లికి జయశంకర్ జిల్లాగా నామకరణం చేయడం మనకు చాలా గర్వకారణం అని, అదేవిధంగా తెలంగాణ లోనే కాక తెలంగాణ వానిని ఇతర దేశాల్లో కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయపట్ల అసమానదుల పట్ల తీవ్రంగా తెలంగాణ వానీని బలంగా వినిపించారు .మేధావి కొత్తపల్లి జయశంకర్ అధ్యాపకునిగా పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడని తెలంగాణ డిమాండ్ను 1969 నుంచి సుసితంగా అధ్యయనం చేస్తూ విశ్లేషిస్తూ ప్రతిరోజు రచనలను రాసేవారని తెలంగాణలో ప్రతి పల్లె ఆయన మాటలతో పోరాటనికి ఆద్యం పోసిందని తెలంగాణలోఆయన తిరగని ప్రాంతం లేదని, అంతర్జాతీయ వేదికల మీద మరియు విశ్వవిద్యాలయాలలో, పరిశోధన సంస్థల సభల్లో సమావేశాల్లో తెలంగాణ రాణా నినాదాన్ని, ముందుకు తీసుకుని వెళ్లిన మొదటి వ్యక్తి అని జీఎం కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం టీ. పోషమల్లు, ఏజీఎం ఐ ఈ డి జోతి, ఏజీఎం సివిల్ రవికుమార్, డీజీఎం ఫైనాన్స్ రాజేశ్వర్, ఐ ఎన్ టి యు సి నాయకులు హుస్సేన్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, జీఎం ఆఫీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర నివాళులు

*భూపాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన యోధులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి, మాజీ వైస్ ఛైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ నాయకులు మేకల సంపత్ కుమార్ సెగ్గం సిద్దు మాడ హరీష్ రెడ్డి బిబిచారి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ బడిదల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవ రత్నం నేషనల్ అవార్డు ఎంపికైన కౌటం రమేష్

*భూపాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త*



సేవరత్నం నేషనల్ అవార్డు ఆగస్టు 2025 సంవత్సరమునకు గాను ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషన్ అసోసియేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగంపల్లి గ్రామవాసి అయిన కౌటం రమేష్ ముదిరాజ్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. అవార్డు నేషనల్ కమిటీ నేషనల్ ఛైర్మన్ మరియు జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయములో అందజేశారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ... బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు అవార్డులను వచ్చే నెల సెప్టెంబర్ 5 న తిరుపతి లోని గంధమనేని శివయ్య మెమోరియల్ ట్రస్టు కమ్యూనిటీ హాల్ లో అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ అవార్డు లెటర్ అందజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ , హనుమ్నాడ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ నెంబర్ వంగ కుమార్ స్వామి, కనుకుంట్ల విజయ్ కుమార్, మల్కరీ అశోక్ బాబు పాల్గొన్నారు

## సకాలంలో ఇంటి పన్ను చెల్లించాలి

**పంచాయతీ కార్యదర్శి తుల్జారాణి**

*రేగొండ ఆగస్టు 06 ప్రభాతవార్త :*



ప్రతి ఒక్కరు సకాలంలో ఇంటి పన్ను, నల్ల పన్ను, వ్యాపార పన్నులు చెల్లించి గ్రామ అభివృ ద్ధికి సహకరించాలని రేగొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి తుల్జారాణి కోరారు. బుధవారం రేగొండలో ఇంటింటికి తిరుగుతూ గ్రామ కారోబార్, సిబ్బంది ఇంటి పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి విషయంలో అందరి సహకారం తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కారోబార్ ముష్క రమేష్, సిబ్బంది రత్న మొగిలి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**

**రేగొండలో కస్తూర్బా గురుకుల పాఠశాల తనిఖీ**

*రేగొండ ఆగస్టు 6 ప్రభాతవార్త :*



గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ౖ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను స్థానికల సంస్థల అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ౖ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని స్టాక్ పొజిషన్ విద్యార్థుల హాజరు వివరాలను తనిఖీ చేశారు. విద్యా ప్రమాణాలు, వంటశాల, డైనింగ్ ఏరియా, తరగతి గదులు, గురుకుల పాఠశాల పరిసర ప్రాంతాల పారిశుద్ధ నివారణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి ౖ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడమే కాకుండా పరుశరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తాజా కూరగాయలను వినియోగించాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యా బోధన చేయాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో జయశంకర్ జయంతి వేడుకలు

*భూపాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త*



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరై జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం పోషమల్లు పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*భూపాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ నాయకులతో సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పేదల పక్షాన, కార్మిక వర్గాన సుదీర్ఘ పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల మెప్పును పొందుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవంలో ముఖ్య పాత్ర పోషించిందని తెలిపారు. దేశంలో ఇల్లు లేని నిరుపేదలకు లక్షల ఎకరాలు పంచిపెట్టిన చరిత్ర సిపిఐ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండ కడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. ఈనెల ఆగస్ట్ 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లాలో కుత్బుల్లాపూర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా శ్రేయస్సు కోసం చర్చలు జరిపి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని కోరారు. కావున సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభలను మేధావులు యువకులు ప్రజా సంఘాల నాయకులు జయప్రదం చేయాలని రాజ్ కుమార్ కోరారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజాపల్లి సుధాకర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్ జిల్లా సమితి సభ్యులు నూకల చంద్రమోళి తాళ్ల పోషం ఎండి కరిముల్లా యాకూబ్ పాషా నాయకులు తిరుపతి రెడ్డి శ్రావణ్ కుమార్ రమేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ



బయ్యారం,ఆగస్టు6,ప్రభాతవార్త: వర్షాకాలం సమీపించినందున సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ అన్నారు. బుధవారం బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల నేపథ్యంలో ప్రజలు ఆసుపత్రికి ఎక్కువగా వస్తున్నందున ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండాలన్నారు. మందులు సరిపడా నిల్వ ఉంచుకోవాలన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులు, రాపిడ్ టెస్టులు నిర్వహించాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణ సమర్ధవంతంగా నిర్వహించాలని, నీటి నిల్వ ప్రాంతాల్లో బ్లీచింగ్ చేయించాలని, సీజనల్ వ్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఇంచార్జ్ కలెక్టర్ వెంట డాక్టర్ విజయ్‌కుమార్, ఎంపిడివో విజయలక్ష్మి, ఎంఈవో దేవేంద్రచారి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఏఎన్ఎంలు, ఫార్మాసిస్ట్ రామనర్సయ్య, ల్యాబ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం

బయ్యారం,ఆగస్టు6,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని ఎంపీపీఎస్ పీజీ రోడ్డు పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా కొంతకాలం పనిచేసి ప్రమోషన్‌పై ఎంపియుపిఎస్ కొత్తగూడ పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు తీగల రమేష్‌ను పాఠశాల హెచ్.ఎం ఆర్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా ఆత్మీయ సన్మానం, వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దేవేంద్రచారి, కాంప్లెక్స్ హెచ్.ఎంలు లింగరాజు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు వీరన్న, ఉప్పలయ్య, బావ్‌సింగ్, భద్రునాయక్, కుమారి, వెంకన్న, ప్రవీణ్, వెంకటరమణ, రమేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు

### -మలేరియా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



సీజనల్ వ్యాదులు ప్రబలుతున్న నేపథ్యంలో మలేరియా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్‌నాయక్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్‌లు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిహబ్, డయాగ్నస్టిక్ సెంటర్, బ్లడ్‌బ్యాంక్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే రోగాల నివారణకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, పల్లెవాసుల్లో ఆరోగ్య అవగాహన పెంచేందుకు ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ నెల 10నుండి 25వరకు మాస్ అడ్మినిస్ట్రేషన్ చేపట్టడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ జగదీశ్వర్, డిప్యూటి డియంహెచ్‌వో సుధీర్‌రెడ్డి, కె.వి రాజు, పురుషోత్తం, రామకృష్ణ, ప్రోగ్రాం ఆఫిసర్‌లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

చిన్నగూడూరు,ఆగస్టు6,ప్రభాతవార్త: మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎంపిడివో యాకయ్య వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుక

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో బుధవారం తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ, అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌లు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ నర్సింహస్వామి, ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ కిరణ్, డివిహెచ్‌ఓ కిరణ్‌కుమార్, గ్రౌండ్ వాటర్ డిడి వేముల సురేష్, డిహెచ్ఎస్ఓ మరియన్న, మత్స్యశాఖ అధికారి వీరన్న, మైనింగ్ అధికారి వెంకటరమణ, యూత్ వెల్ఫేర్ అధికారిని జ్యోతి, సూపరింటెండెంట్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్‌ది కీలకపాత్ర

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు6,ప్రభావార్త:



తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ కీలకపాత్ర పోషించారని టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం జయశంకర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాన తొలిదశ, మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి రాష్ట్ర సాధనకు కారకులైయ్యారని వారి త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉద్యోగులు వీరన్న, మధు, రోహిత్, సునిల్, సురేష్, ఫిరోజ్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## చిన్నగూడూరు పోస్ట్ అధికారి సస్పెండ్

చిన్నగూడూరు,ఆగస్టు6,ప్రభాతవార్త:



మండలకేంద్రానికి చెందిన పోస్టు అధికారిని సస్పెండ్ చేసినట్లు పోస్టల్‌శాఖ అధికారి రవి తెలిపారు. చిన్నగూడూరు పోస్టుఆఫిసర్‌ను తనిఖీ చేయగా రూ.14,488/- తక్కువగా కనిపిస్తున్నాయని, అదేవిధంగా గ్రామస్థులు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన నగదు పోస్టు బుక్‌లో నమోదు చేయలేదని కొందరు పిర్యాదు చేయగా ఇంకా రికార్డులు తనిఖీ చేయాల్సి ఉందని పూర్తి విచారణ జరిపి అతనిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.




## ఇర్సులాపురం ఎంపీటీసీ బరిలో నర్సయ్య

బయ్యారం,ఆగస్టు6,ప్రభాతవార్త:



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇర్సులాపురం ఎంపీటీసీ బరిలో నిలబడానికి సిద్దంగా ఉన్నానని స్థానికుడు దొంతు నర్సయ్య బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇర్సులాపురం, కోటగడ్డ ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబడడానికి సిద్దంగా ఉన్నానని పార్టీ బీఫామ్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగానైనా పోటీలో ఉంటానని తెలిపారు. ఈ రెండు గ్రామాల ప్రజలు నా వ్యక్తిత్వాన్ని చూసి గత 30ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోపనిచేస్తున్నానని ప్రజల అభిష్టం మేరకే పోటీ చేయడానికి నిర్ణయించుకున్నానని తెలిపారు. అనేకమంది పార్టీలు మారినా నేను ఇప్పటి వరకు పార్టీ మారలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ జెండాను ఎగురవేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.

## యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

### -ఏడిఏ శ్రీనివాసరావు

బయ్యారం,ఆగస్టు6,ప్రభాతవార్త:



మండలంలో యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని లక్ష్మిగణేష్, రైతుమిత్ర, కొత్తపేటలోని మదీనా ట్రేడర్స్, శ్రీదివ్య ట్రేడర్స్, షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫర్టిలైజర్స్ షాపుల్లో స్టాక్‌బోర్డు, బిల్ పుస్తకాలు పరిశీలించారు. ఎరువుల దుకాణాల యజమానులు యూరియా కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఏవో రాంజి, టెన్నికల్ ఏవో రాజు, ఎఈవోలు నాగరాజు, ఫయాజ్‌లు పాల్గొన్నారు.

## పీడిత వర్గాల ప్రజా గొంతుక గద్దర్

### -గుగులోతు కిషన్‌నాయక్

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు6,ప్రభాతవార్త: దళిత బహుజన పీడీత వర్గాల ప్రజా గొంతుక, ప్రజా యుద్ధనౌక గద్దర్ అని సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాక అద్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. గద్దర రెండవ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కోర్టు ప్రాంగాణంలో గద్దర చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గద్దర అత్యంత పేదరికంలో జన్మించి ఆర్ఈసి ఇంజనీరింగ్ కాలేజిలో బి.టెక్ చదివి విద్యార్థి సంఘంలో పనిచేశారన్నారు. తెలంగాణలో దళిత, గిరిజన బహుజన పీడిత వర్గాల కోసం కాలుకి గజ్జ కట్టుకొని గ్రామగ్రామాన తిరుగుతూ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకై నిలబడ్డాడన్నారు. ఈ కార్యక్రమంలో సామ పాపన్న, దుడ్డెల రామ్మూర్తి, భూక్య శ్రీనివాస్, వాసం ఆనంద్, బుద్దియానాయక్, ఉప్పలయ్య, గణేష్, వెంకన్న, సందు రామన్న, ఎల్లయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో శ్రావణ మాస బోనాల సందడి

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 6



ప్రతి ఏటా అనాదిగా ఆనవాయితీగా వస్తున్న ఊర ముత్యాలమ్మ తల్లి శ్రావణ మాస బోనాల జాతర మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు డప్పు చప్పుళ్ళు, పోతురాజు వేషాలు,డీజే మోతలతో గ్రామాలు మారుమోగాయి, ఉదయం ముత్యాలమ్మ తల్లికి ప్రీతిపాత్రమైన నైవేద్యం సమర్పించి గొర్రె పొట్టేళ్లు, కోళ్లు బలిచ్చి పోతురాజు ను శాంతింప చేశారు సాయంత్రం మట్టికుండలో నైవేద్యం వండి బోనంతో గుంపులుగా ముత్యాలమ్మ ఆలయం ప్రాంగణానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో ఆ తల్లికి బోనం సమర్పించి ఊరు, వాడ, పల్లెలను, పాడిపంటలు, సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని ఆ తల్లిని మండల ప్రజలు వేడుకున్నారు.

## జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక సందర్శన

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 6



మండలంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ కె అనిల్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా పర్యటించినట్లు వారు తెలిపారు. తాసిల్దార్ టీ తరంగిణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే బషీర్, సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు, జూనియర్ అసిస్టెంట్ భగవాన్, వినయ్, రజిని కాంత్, స్నేహలత, రికార్డ్ అసిస్టెంట్ రామ్ చంద్రు, సందీప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఆచార్య జయశంకర్ జీవితం.. దేశానికే ఆదర్శం..

### ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి

తొర్రూరు జూలై 6 ప్రభాతవార్త

తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జీవితం దేశానికే ఆదర్శమని ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఏఎంసీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి, పి,ఎ, సి,ఎస్ చైర్మన్ కాకిరా ల హరిప్రసాద్ లు అన్నారు. బుధవారం వారి 91 జయంతి సందర్భంగా అన్నారం రోడ్ లో గల ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంచు సంతోష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, హనుమాన్ల నరేందర్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, చిట్టి మల్ల మహేష్, తలారి అశోక్, సంపత్, యాకయ్య, రామలింగం, పెద్ది ప్రవీణ్, రాంబాబు, ముత్యం అన్వేష్, కొండం ఉపేందర్ రెడ్డి, సట్ల చంటి, అన్వేష్, సాబీర్, వంశీ, వెంకట్, యాకూబ్ రెడ్డి, సాయి, పాల్గొన్నారు.



## తెలంగాణ సాత్వికుడు ఆచార్య జయశంకర్

### -వేములపల్లి సుబ్బారావు

నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త



ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన స్వర్గీయ జయశంకర్ తెలంగాణ సాత్వికుడని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు అన్నారు. జయశంకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగా పడ్డ తెలంగాణ ప్రజలను కాపాడుకోవాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌నుండి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటే శరణ్యమని తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎంతో మంది విద్యార్థుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను పరిరక్షించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం విద్యార్థులు ఎంతో కృషి చేయాల్సి న అవసరం ఉందని ఇందు కోసం ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరుతెచ్చి ఉన్నతులుగా ఎదిగి రాష్ట్ర అభివృద్ధిలో తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణచారి, లెక్చరర్లు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పల్లం నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా పోచమ్మతల్లి బోనాలు

ఖానాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త



పోచమ్మతల్లి బోనాలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పోచమ్మతల్లి బోనాలను మండల ప్రజలు అందరు భక్తి శ్రద్ధలతో బుదవారం ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి బోనాల సందర్భంగా పోచమ్మతల్లి దేవాలయాల్లో భక్తులందరు తమ ఇంటి నుండి బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో తల్లికి బోనాలు సమర్పించారు. పోచమ్మతల్లి దయతో పాడిపంటలు, ఆయురారోగ్యాలు అందరు బాగుండాలని పోచమ్మ తల్లిని సమర్పించారు. మండలంలోని రంగాపురం గ్రామంలో పోచమ్మ తల్లి గుడికి వెళ్లే దారిలో కనీసం వీది దీపాలను ఏర్పాటు చేయలేదని గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. సంవత్సరానికి ఒకసారి జరిగే బోనాల అప్పుడైనా కనీస సౌకర్యాలు కల్పించకపోవడం ఏమిటని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన వేములపల్లి రాజు, రెండు పెద్ద లైట్లు ఏర్పాటు చేస్తే ఆ వెలుతురులోనే బోనాలు సమర్పించినట్లు ఆ ఊరి ప్రజలు తెలిపారు. పంచాయతీ సిబ్బంది కనీసం ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు.

## తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫేసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 6, ప్రభాతవార్త

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫేసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల, విజయలక్ష్మి, మహేష్, సంధ్యారాణి, రజిని, ఎస్‌కె. అహ్మద్, అరుణ, కిరణ్‌కుమార్, లీలావతి, ఐలయ్య, పోలిసులు కుమారస్వామి, రంజిత్‌కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ముత్యామ్మ తల్లికి బోనాల చెల్లింపు

### బోనాల పండుగ

నెల్లికుదురు,ఆగస్టు 6, ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ముత్యాలమ్మకు భోనాలు చెల్లించి బుధవారం ఘనంగా బొనాల పండుగ నిర్వహించారు.బోనాల పండుగను పురష్కరించుకుని ఉదయం నుండి భక్తులు అమ్మవారి ఆలయాన్ని చేరుకుని ప్రత్యేక దర్శనంతోపాటు తల్లికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.మధ్యాహ్నం నుండి సాయిత్రం వరకు గ్రామ మహిళలు బోనాలనెత్తుకుని డప్పుచప్పుల్ల నడుమ శివసత్తులు నృత్యాలు చేసుకుంటూ ఆలయం చేరుకుని ముత్యాలమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించి,వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగ పండాలని అమ్మవారిని వేడుకున్నారు.కాగ బోనాల పండుగ సందర్భంగా అయా గ్రామాల్లో బోనాల చెల్లింపుకు వెళ్తున్న సమయంలో శివసత్తుల నృత్యాలు, మాటలు,కేకలతో గ్రామాల్లో భక్తిభావంతో కూడిన సందడినెలకొంది.

## ఉప్పలయ్య మృతి ఎమ్మార్పిఎస్‌కు తీరనిలోటు

నెల్లికుదురు,ఆగస్టు 6, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు గుండెపాక ఉప్పలయ్య ఆకాల మృతి ఎమ్మార్పిఎస్‌కు తీరనిలోటని పలువురు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మృతుడు ఉప్పలయ్య స్వగ్రామంలో ఉంచిన భౌతికాయాన్ని పలువురు మాలమహానాడు ఎమ్మార్పిఎస్,కాంగ్రేస్ పార్టీ నాయకులతోపాటు పలు పార్టీలు,స్వచ్ఛంధసంస్దల నాయకులు భౌతికాయం వద్ద పూలమాలలు వేసి నివాళ్ళుర్పించడంతోపాటు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరిరెడ్డి,బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,డిసిసి ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,నాయకులు ఆకుతోట సంతోష్,వెన్నం క్రాంతి,వేణు,జగన్,రాజు నాయక్,మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్,నాయకులు రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్,మండల అద్యక్షులు కారెం ప్రశాంత్,పత్తి దర్గయ్య,మయ్య వెంకన్న,బొట్టుమంచి బిక్షపతి,బచ్చు సత్తయ్య,గార ఉపేందర్,బూర్గుల సంజీవ,బింగి సోమయ్య,కాటమల్ల వెంకన్న,గార అనీల్,పత్తి ఎల్లస్వామిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసి పోరాట దినం ను జయప్రదం చేయండి

గంగారం ఆగస్టు 06ప్రభాతవా

గంగారం మండలం మర్రిగూడెం గ్రామంలో బుదవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా కామ్రేడ్ సువర్ణపాక పుల్లక్క, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకురాలు మాజీ జడ్పిటిసి పాల్గొని మాట్లాడుతూ... ప్రపంచ ఆదివాసుల రక్షణ కోసం మొట్టమొదటిసారిగా జెనీవాలో 1982 ఆగస్టు 9న ప్రపంచ దేశాల వర్కింగ్ గ్రూపుల సమావేశాన్ని 1070 దేశాల ప్రతినిధులతో ఐక్యరాజ్యసమితి నిర్వహించింది ప్రపంచవ్యాప్తంగా ఆదివాసులపై సమగ్ర అధ్యయనం చేసిన ఐక్యరాజ్యసమితి ఆదివాసీల సమస్యలు అన్ని దేశాలలో ఒకే విధంగా ఉన్నాయని గుర్తించి ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినం జరపాలని తీర్మానించిందనీ అన్నారు. రాజ్యాంగంలో ఐదు ఆరు షెడ్యూల్ ఏర్పాటు అయితే నేడు ఈ చట్టాల ఊసే లేకుండా వీ అంతేకాకుండా చత్తీస్గఢ్ మధ్య భారతంలో అమాయక ఆదివాసుల భూములను కొల్లగొట్టడం కోసం అక్కడ మల్టీనేషన్



కంపెనీలను స్థాపించడానికి సామ్రాజ్యవాద మల్టీనేషన్ కంపెనీలతో చేయి కల్పిన బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ పేరుతో అక్కడి ప్రజలను వారి హక్కులను రక్షి ంచడానికి ప్రశ్నించే గొంతు గా నిలబడ్డ మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్య చేయడం ఆదివాసి ప్రజల హననాన్ని వెంటనే ఆపాలని విప్లవోద్యమ పోరాటాల ద్వారా సాధించుకున్న ఆదివాసి హక్కులను అమలు చేయుటకై ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న బాబి, మేడ ఎల్లయ్య, సువర్ణపాక శ్రీను, వెంకన్న, వినేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల నిరక్ష్యంవిద్యుత్ షాక్ తగిలి మేక మృతి

కొత్తగూడ ఆగస్టు 06 ప్రభాత వార్త

విద్యుత్ షాక్ తగిలి మేక మృతి చెందిన సంఘటన మండలం లోని పోగుళ్లపల్లి గ్రామ సమీపంలోని వజ్జని వర్రె వద్ద నూతన బ్రిడ్జి సమీపంలో విద్యుత్ ట్రాన్స్ఫర్ కిందికి ఉండడం వల్ల ఈ సంఘటన జరిగిందని అదే గ్రామానికి చెందిన గట్టి భద్రక్క మేకలను కాస్తుండగా రెండు ఫిట్ల ఎత్తు లో ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో విద్యుత్ వైర్లు తలిగి మేక అక్కడికక్కడే మృతి చెందింది. భద్రమ్మ మేకను ఏమైందోనని ముట్టుకపోయే వరకే షాట్ కొట్టడంతో కింద పడిపోయిందని ఆమె తెలిపింది. ఈ విషయం విద్యుత్ అధికారులకు చెప్పిన స్పందించడం లేదని మరి ఎవరికైనా ప్రమాదం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .విద్యుత్ ట్రాన్స్ఫార్ల చుట్టూ ఎక్కడ భద్రత లేకుండా ఉన్నాయో అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ ల చుట్టూ భద్రత ఏర్పాటు చేయాలని పలువురు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త



గూడూరుకు చెందిన సీనియర్ పాత్రికేయుడు, టియుడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షుడు కోరె పాపయ్య తల్లి కోరె మల్లమ్మ బుధవారం ఉదయం మృతి చెందగా పాపయ్య సోదరులు, కుటుంబ సభ్యులను టియుడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడిపెల్లి శ్రీహరిలు పరామర్శించారు. మల్లమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించి పరామర్శించిన వారిలో టియుడబ్ల్యుజె ఐజెయు మండల అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రంతో పాటు జిల్లా, మండల ప్రతినిధులు ముక్తవరం సత్యనారాయణ, ఉమ్మగాని మధు, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, వీరస్వామి, యాదగిరి, వెంకటేష్, యాకుబలీ, సురేష్, మహేందర్‌రెడ్డిలు ఉన్నారు. ఇదిలా ఉండగా పాపయ్య తల్లి మల్లమ్మ మృతదేహాన్ని స్థానిక వివిధ రాజకీయపార్టీల నాయకులు కూడా సందర్శించి నివాళులర్పించారు. పాపయ్య సోదరులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పలు దినపత్రికల జర్నలిస్టులు కమటం సంతోష్, ఎస్‌కె యాకుబ్, గడ్డల శ్రీనివాస్ తదితరులు కూడా పాపయ్య సోదరులను పరామర్శించారు.

## అడిషనల్ కలెక్టర్ సందర్శన

గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త

గూడూరు తహసిల్ కార్యాలయాన్ని మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కె అనిల్‌కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో ఇటీవల నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులపై తహసిల్దార్ నాగభవానితో సమీక్షించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణ సందర్భంగా రైతుల నుండి అందిన ధరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ఫైల్స్‌ను పరిశీలించి పలు సూచనలు చేసారు.



## సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అక్రమ అరెస్టును ఖండించండ

ఆగస్టు 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ను బుధవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం, సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తో పాటు మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకులు నిడిగొండ రజిత జిల్లా అధ్యక్షులు సమ్మక్క ఇతరుల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడానికి ప్రజాస్వామికవాదులు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని సిఐటియు కోరుతుంది. మధ్యాహ్న భోజనం కార్మికుల వేతనాలు పెంచాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు ఇచ్చింది. హైదరాబాదులో ధర్నాకు అనుమతి ఇచ్చిన పోలీసులు అర్ధరాత్రి అరెస్టులు చేయడం ఏంటని దేశంలో శాంతియుత నిరసన వ్యక్తం చేసే హక్కు ఉన్న పాలకవర్గాలు నిర్బంధం ద్వారా అక్రమ అరెస్టుల ద్వారా అణచివేయాలని చూస్తున్నారు

## గూడూరులో సామూహిక తీజ్ ఉత్సవాలు

గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త



ప్రతి శ్రావణమాసంలో బంజారా కుటుంబాలు అత్యంత భక్తి ప్రపత్తుల మధ్య జరుపుకునే తీజ్ ఉత్సవాలను మండలస్థాయిలో గూడూరులో సామూహికంగా నిర్వహిస్తున్నారు. ఈమేరకు 42 మందితో కూడిన తీజ్ ఉత్సవ నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసుకొని వేడుకలకు శ్రీకారం చుట్టారు. వెదురు బుట్టల్లో గోధుమలు నానబెట్టి తొమ్మిది రోజుల పాటు నిష్టగా పూజలు నిర్వహించిన అనంతరం ఏపుగా పెరిగిన గోధుమనారు బుట్టలను (తీజ్‌లు) చివరిరోజు మేళతాళాలతో ఊరేగించి వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇదే తీజ్ వేడుక. కాగా గూడూరులో సామూహికంగా ఈ వేడుకలు నిర్వహించేందుకు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఈనెల 4న తీజ్ వేడుకలకు శ్రీకారం చుట్టారు. ప్రతిరోజు పవిత్ర జలాన్ని డప్పు చప్పుళ్లతో వేదిక వద్దకు తరలించి గోధుమలు ఉంచిన బుట్టల్లో పోస్తారు. మూడు రోజులుగా ఈ ప్రక్రియ కొనసాగుతుండగా తొమ్మిది రోజుల వేడుకల్లో భాగంగా ఈనెల 6న బోరడి తీజ్, 11న డమోళీ తీజ్, 12న గణ్‌గోర్ తీజ్ నిర్వహించి ఈనెల 13న చివరిరోజు తీజ్ తోడేర్, తీజ్ వేరాయేర్‌ల పేరుతో ఊరేగింపు నిర్వహించి తీజ్‌లను పట్టణ సమీపంలోని పాకాలవాగులో నిమజ్జనం చేయనున్నట్లు తీజ్ ఉత్సవ కమిటీ ప్రకటించింది.

## ప్రయోగాలతోనే సైన్స్ బోధన సఫలీకృతం


### -జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 6 :

విజ్ఞాన శాస్త్ర విషయాలను విద్యార్థులకు ప్రయోగాత్మకంగా బోధించినప్పుడే వారిలో శాస్త్రీయ వైఖరులు పెంపొందుతాయని హనుమకొండ జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి తెలిపారు. బుధవారం హనుమకొండలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లష్కర్ బజార్ ప్రాంగణంలో గల జిల్లా సైన్స్ కేంద్రంలో అమెరికన్ టెలిఫోన్ అండ్ టెలిగ్రాఫ్ ఏటి !! టి సంస్థ ప్రోత్బలంతో అగస్త్య ఫౌండేషన్ వారి సౌజన్యంతో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు వివిధ భౌతిక రసాయన శాస్త్ర దృగ్విషయాలను ప్రయోగాత్మకంగా సులభంగా బోధించుటకుగాను తక్కువ ఖర్చుతో నిర్వహించదగిన కృత్యాలను ఉపాధ్యాయులచే చేయించడం జరిగినది. కార్యక్రమం ఉద్దేశించి జిల్లా సైన్స్ అధికారి మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఉపాధ్యాయుడు తమ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను సిద్ధం చేసుకుని వీలైనన్ని ఎక్కువ విషయాలను విద్యార్థులకు ప్రయోగాత్మకంగా బోధించడం కోసం ప్రణాళిక రూపొందించుకొని అమలు చేయడం ద్వారా విద్యార్థుల దృష్టిని ప్రయోగాల వైపు మళ్లించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి 50 మంది భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులతో పాటు జిల్లా భౌతిక శాస్త్ర ఫోరం ప్రతినిధులు ఏ.జ్ఞానేశ్వర్, సత్యనారాయణ పాల్గొనగా అగస్త్య ఫౌండేషన్ ఏరియా మేనేజర్ చల్ల మోనిక, విషయ నిపుణులు డి.వెంకటరెడ్డి, రిసోర్స్ పర్సన్ లు మహేందర్, మహేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన మొక్కజొన్న పంటపై విచారణ

కొత్తగూడ ఆగస్టు 06 ప్రభాతవార్త



మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీకి చెందిన ఆదివాసీ గిరిజన యువకుడు మోకాళ్ళ సుధీర్ వేసిన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన భూమిని మహబూబాబాద్ జిల్లా డిఎస్పి తిరుపతి రావు బుధవారం పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏది ఏమైనా వేసిన మొక్కజొన్న పంటను టాక్టర్లతో దున్ని ధ్వంసం చేయడం సరైంది కాదని అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు విచారణ చేయడం జరిగిందన్నారు. ఆయన వెంట ఎస్సై రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది వున్నారు.

## తల్లి పాలు అమృతం లాంటిది

కొత్తగూడ ఆగస్టు 06 ప్రభాత వార్త



బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం. తల్లిపాలు అమృతంతో సమానం. బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనవి. అమ్మ పాలు అమృతంతో సమానమని పెద్దలు అంటారు. శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు తాగడం ఎంతగానో అవసరం. అమ్మ పాలు శిశువులకు సంజీవని లాంటివి. జన్మనిచ్చిన గంటలోపు శిశువులకు తల్లిపాలు తాగిస్తారు. ఆ తర్వాత ఆరు నెలల పాటు శిశువులకు తల్లిపాలు తాపిస్తారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియ జేసేందుకు గాను బుధవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పోలారం అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వ ర్యంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీని సిడిపిఓ నీలిమ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామలక్షి ్మ, అంగన్వాడి టీచర్ లక్షి ్మ, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త

మండలంలోని భూపతిపేట సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం జరిగింది. లారీ-కారు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జు కాగా లారీ రోడ్డు కిందికి దిగిపోయింది. ఈ ప్రమాద సంఘటనలో కారులో ఉన్న నర్సంపేట పట్టణానికి చెందిన వ్యాపారి బూర అశోక్‌కుమార్ (54) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సంఘటన సమాచారం అందుకున్న గూడూరు ఎస్‌ఐ గిరిధర్‌రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి కారులో ఇరుక్కుపోయిన అశోక్‌కుమార్ మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేటకు తరలించారు. గూడూరు నుండి నర్సంపేటకు వెళ్లే క్రమంలో అశోక్‌కుమార్ ప్రయాణిస్తున్న కారు మండలంలోని భూపతిపేట సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని వేగంగా వెళ్లి ఢీకొట్టడం వల్ల ఈప్రమాదం జరిగిందని ఎస్‌ఐ తెలిపారు. మృతుడి భార్య బూర స్రవంతి ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడు నర్సంపేట మాజీ జెడ్పీటీసి బూర ఆగయ్య తనయుడు.

# ప్రమాదానికి ఆహ్వానం... స్క్రాప్ దుకాణం..!

**- తేడా జరిగితే పెను ప్రమాదమే..!!**

**- ఇండ్లమధ్యే అగ్నిగుండంలా స్క్రాప్ దుకాణాలు**

**- ట్రేడ్ లైసెన్స్‌లు లేకుండానే వ్యాపారాలు**

**- నిబంధనలు పాటించకుంటే భారీ ప్రమాదమే**

**- పెద్దషెడ్డుల్లో స్క్రాప్ దుకాణాలు నడిపిస్తూ జీపీ ఆదాయానికి గండి**

*బచ్చన్నపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

రూ.లక్షల్లో టర్నోవర్తో కొనసాగుతున్న తుక్కు (స్క్రాప్) దుకాణాల నిర్వాహకులు నిబంధనలు పాటించడం లేదు. ప్రస్తుత దృష్ట్యా ప్రమాదాలు జరిగే అవకాశాలున్నా ఎవరూ అగ్నిమాపక శాఖ, గ్రామపంచాయతి అభివృద్ధి శాఖ, వైద్యశాఖ పలు శాఖలు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇండ్ల మధ్యే స్క్రాప్ దుకాణాలు బచ్చన్నపేట గ్రామపంచాయతిలో స్క్రాప్ దుకాణాలు రోజుకోకటి వెలుస్తుంది. కండ్ల ముందే అగ్ని ప్రమాదాల ఘటనలు ఎన్నో చూస్తున్నాం. ప్రమాదం మనవద్దకు రాకముందే గుర్తిస్తే బాగుంటుందని బచ్చన్నపేట ప్రజలు వేడుకుంటున్నారు.



స్క్రాప్ దుకాణాలు రోజుకోకటి వెలుస్తుంది. కండ్ల ముందే అగ్ని ప్రమాదాల ఘటనలు ఎన్నో చూస్తున్నాం. ప్రమాదం మనవద్దకు రాకముందే గుర్తిస్తే బాగుంటుందని బచ్చన్నపేట గోపాల్‌నగర్ ప్రజలు వేడుకుంటున్నారు. రెండు గ్రామపంచాయతిలలో పదికి పైగా స్క్రాప్ దుకాణాలు విచ్చలవిడిగా ఇండ్ల మధ్యలో వెలిశాయి. స్క్రాప్‌ను తుక్కుగా చేసే క్రమంలో భారీశబ్దాలు రావడంతో కాలనీల ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. స్క్రాప్ దుకాణాదారులు రాత్రి వేళల్లో దొంగ సామాన్లనుకొని నగరానికి తరలిస్తున్నారు. బైకులు, ఇతర వాహనాలను దొంగతనం చేసి స్క్రాప్‌దుకాణాలకు తీసుకురాగా రాత్రికిరాత్రే ఆనవాలు లేకుండా చేస్తూ అక్రమంగా కోట్లల్లో సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్క్రాప్ దుకాణాదారులు ఎలాంటి నిబంధలు పాటించకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో గబ్బిలాల్‌పేటలోని ఓ దుకాణంలో పెద్దఎత్తున మంటలు వ్యాపించడంతో భారీ మొత్తంలో స్క్రాప్ బుడిదవగా, చుట్టు పక్కల నాలుగు ఇండ్లల్లో భారీ నష్టం ఏర్పడింది. బచ్చన్నపేట, గోపాల్‌నగర్ రెండు గ్రామపంచాయతి ఇండ్ల మధ్యలో ఉన్న దుకాణాలపై చర్యలు తీసుకుంటే నష్టం సంభవించదని, లేకుంటే పెద్ద ఎత్తున ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని కాలనీవాసులు ప్రభుత్వాన్ని వేడుకొంటున్నారు. చేయాలంటే తప్పకుండా ట్రేడ్ లైసెన్సులు కలిగి ఉండాలి. బచ్చన్నపేట మండలంలోని అక్రమంగా స్క్రాప్ దుకాణాలు నడిపిస్తూ రూ.కోట్లలో అర్జిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామపంచాయతీ చట్టంప్రకారం వాణిజ్య వ్యాపారాలు నిర్వహించే వారు ఆన్‌లైన్ ద్వారా వ్యాపార లైసెన్సు పొందాలి. లైసెన్సులు లేకుండా పెద్ద షెడ్డుల్లో స్క్రాప్ దుకాణాలు నడిస్తూ గ్రామపంచాయతి ఆదాయానికి గండి కొడుతున్నారు. అక్రమంగా వెలుస్తున్న స్క్రాప్ దుకాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బచ్చన్నపేట వాసులు కోరుతున్నారు.

## తెలంగాణ కాలజ్ఞాని ఆచార్య జయశంకర్

**- పాస్ రాష్ట్ర అధ్యక్షులుడాక్టర్ సంగని మల్లేశ్వర్**

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6 ప్రభాతవార్త :*



తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని ఫూలే ఆశయ సాధన సమితి ( పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ కొనియాడారు. బుధవారం పాస్ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జన్మదినం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్స్ లో ని జయశంకర్ సారూ విగ్రహానికి పాస్ సభ్యులతో కల్సి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి జయశంకర్ సార్ ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారని అయన సేవలను గుర్తుచేశారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ఆచార్య జయశంకర్ సేవను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా, వారి సంకల్పబలం రాష్ట్రసాధనకు చేసిన నిర్విరామ కృషి మరువలేనిదని, నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో చైతన్యం చేయడం వల్లనే రాష్ట్రసాధనకు ఆయువుపట్టు అయ్యారన్నారు. అయన ఆశించినట్టే రాజకీయ ప్రకియతోనే తెలంగాణ వచ్చింది కానీ, దశాబ్ద కాలంలో కొన్ని వర్గాలకు మాత్రం ఫలాలు అందినాయని, సారూ స్ఫూర్తితో సామాజిక తెలంగాణ కోసం మరో ఉద్యమం చేయడం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, ఉమ్మడి జిల్లా కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ జిల్లా నాయకులు డాక్టర్ స్వర్ణలత, మెరుగు బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం

**- ఆర్థికంగా ప్రగతిసాధిస్తున్న మహిళలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :*



కోటి మంది మహిళామణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోనికలెక్టరెట్ ముందు కళ్యాణి స్వయం సహాయక సంఘానికి చెందిన మంజుల అనే మహిళ రెండులక్షల ఋణంతో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్‌ను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. ఈసందర్భంగాకలెక్టర్ స్వయంగా స్టవ్ వెలిగించి పాలు పెట్టి వ్యాపారం బాగా జరగాలని కోరారు.అనంతరం డి ఆర్‌డిఏ పీడీ, ఎల్‌డీఎం, మున్సిపల్ కమిషనర్, బ్యాంక్ అధికారులతో కలిసి కలెక్టర్ టీ తాగి రుచికరంగా ఉందని మంజులను కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారన్నారు.ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా ఎందరో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని, మహిళలను విజయవంతమైన వ్యవస్థాపకులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏఒక్క మహిళ ఎవరిపైన



ఆధారపడకుండా మహిళామణుల స్వయంఉపాధికి ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు.ఇప్పటి వరకు ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్ ద్వారా దాదాపు రోజు మూడు వేల రూపాయల ఆదాయాన్ని మహిళలు పొందుతున్నారన్నారు.వనిత టీ స్టాల్‌లో కేవలం టి అమ్మకం ఒక్కటే కాదని, డిమాండ్‌కు తగ్గట్టుగా చేతిఉత్పత్తుల అమ్మకం, భోజనం, ప్రజలకు అవసరమైన వస్తువుల అమ్మకాలు కూడా ఉంటాయన్నారు. ఏపీడీ, డీపీఎం, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

## మారుమూల అటవీ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ పర్యటన

**-పంకెన కేజీబీవిని సందర్శించిన కలెక్టర్**

**-నాణ్యత లోపిస్తే సస్పెన్షన్ చేసేందుకు కూడా వెనుకాడబోం**

**-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ**

**-నర్సరీలో వెదురు మొక్కల పెంపకం పరిశీలన**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

మారుమూల అటవీ ప్రాంతమైన పలిమల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొదటగా పంకెన గ్రామంలోని కెజిబివి పాఠశాలను సందర్శించి 6వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం



పాఠశాలలోని స్టోర్ రూమ్, వంట గది, సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజనంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నాణ్యత లోపించకుండా చూసుకోవాలని, ఏవైనా జాప్యం లేదా నిరక్ష్యమైతే కఠిన చర్యలతో పాటు అవసరమైతే సస్పెన్షన్ చేసేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపాలని వారిలో ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు రాబొట్టొచ్చని సూచించారు.అనంతరం పలిమల మండలం కేంద్రంలో నూతనంగా నిర్మిస్తు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీకృత కార్యాలయాల భవన నిర్మాణ పనులు, ఏంఆర్‌సి భవనాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ క్యాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం నర్సరీని పరిశీలించిన కలెక్టర్, నర్సరీలో వెదురు మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. ఈ ప్రాంతం వెదురు మొక్కల పెంపకానికి అనుకూలం కావడంతో వెదురు మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు సూచించారు.అక్కడి నుంచి మొదెడు రేంజ్ పరిధిలోని దట్టమైన అడవిలో పర్యటించి అటవీ శాఖ వాచ్‌టవర్, అడవుల సంరక్షణ, పెంపకానికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.అటవీ శాఖ వాచ్ టవర్ ప్రాంతంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ఖాళీగా ఉన్న అటవీ భూముల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, తహసీల్దార్ అనిల్, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మతల్లి బోనాల వేడుకలు

*పర్వతగిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రంలో బుధవారం జరుగుతున్న పోచమ్మ బోనాల కార్యక్రమంలో భాగంగా పోచమ్మ దేవాలయంలో గ్రామస్తులతో కలిసి పోచమ్మతల్లి చల్లని చూపు దీవెనలు ఎల్లవేళలా మన గ్రామ ప్రజల మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మొక్కులు సమర్పించిన గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, ఎంపీఓ శేషు, పర్వతగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు, కారోబార్ మేడిశెట్టి కరుణాకర్.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఉజ్వలభవిష్యత్‌కు అధికారులు అంకితభావంతో పనిచేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు అధికారులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రతీపాఠశాలను విధిగా పర్యవేక్షణ చేయాలని, విద్యలో విద్యార్థులు ముందంజలో ఉండేందుకు విద్యార్థుల విద్యలో సామర్థ్యాలను పరీక్షిస్తూ తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లాఅదనపు కెలక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యా సంస్థలలో కావలసిన వసతులను సమకూర్చేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. విద్యాశాఖ అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాసంస్థల పనితీరును వయోజన విద్యాశాఖ సంచాలకులు ఉషారాణితో కలిసి విద్యాశాఖ జిల్లాఅధికారులతోనూ, మండల విద్యాధికారులతోను కలిసి అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండ లవిద్యాధికారులు విద్యాసంస్థలన్నింటిని పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. వారి పరిధిలోని



పాఠశాలలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు పాఠశాలలు పర్యవేక్షించి, సంబంధిత సమాచారాన్ని జిల్లా కార్యాలయానికి తెలియజేయాలని అన్నారు. ఏవిధమైన సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించుకోవడం ద్వారా విద్యార్థులకు వసతుల కల్పనతో ఉత్తమ ఫలితాలు రాబట్టు వచ్చునన్నారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాంలు అందరికి చేరినది లేనిది అడిగి తెలుసుకున్నారు, వాటి స్థితిని గురించి నివేదిక అందజేయాలన్నారు. పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్ల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించామన్నారు. ఇంకా ఎక్కడైనా ఏ సమస్యలున్నా ఆలస్యం చేయకుండా తెలియపర్చాలి అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు మార్గ నిర్దేశం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా విద్యాసంస్థలను మరింత మెరుగు పరుచుకునేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. విద్యార్థుల నమోదు సంఖ్య పెరగాలే కానీ తగ్గరాదన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భోజనం కొరకు మెనూలో మార్పు చేపట్టినందున అందుకు అనుగుణంగా మెనూ పాటిస్తున్నారా లేదా ప్రత్యక్షంగా అధికారులు భోజనం చేసి నాణ్యతను పరిశీలించాలన్నారు. ఎఎక్స్ ఎల్ ప్రవేశపెట్టిన ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇంటర్నెట్ కనెక్షన్ తప్పక ఉండి తీరాలన్నారు. విద్యాసంస్థల పనితీరుపై ప్రతిరోజు కేవలం వాట్స్ అప్‌లో ఫోటోల రూపంలోనే కాకుండా పరిశుభ్రతను తెలియజేస్తూ చేపట్టిన కార్యక్రమాల వివరాలు తెలియజేయాలన్నారు. జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీల్లో ప్రతివిద్యార్థి పాల్గొనేలా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ సత్యమూర్తి, ఆర్థిక, ఖాతాల విభాగాధికారులు భోజన్న, రాజు, బాలికల పరిరక్షణ అధికారి గౌసియాబేగం మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**-యూరియా స్టాక్ పెట్టుకోవాలి**
**- నైట్ టైం ఇద్దరు డాక్టర్లు ఉండాలి**
**- విద్యార్థులు బాగా కష్టపడాలి**
**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*బచ్చన్నపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఆసుపత్రి లోనే మెరుగైన వైద్య సేవలు అందుతాయని అలాగే ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నతమైన విద్య ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటనలు చేశారు. ముందుగా మన గ్రోమోర్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసి ఇప్పటివరకు జరిగిన యూరియా అమ్మకాలను.. అలాగే ఒక రైతుకు ఎన్ని యూరియా బస్తాలను అమ్ముతున్నారో పరిశీలించి యూరియా తీసుకెళ్లిన ఒక రైతుకు వ్యవసాయ అధికారి ద్వారా ఫోన్ చేపించి యూరియా కొనుగోలు మీద అభిప్రాయం తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కి కలెక్టర్ వెళ్ళి యూరియా నిలవలను పరిశీలించి ఎప్పటికప్పుడు యూరియాను తెప్పించుకోవాలన్నారు. అనంతరం సిహెచ్సి ని సందర్శించి ముందుగా వైద్య సిబ్బంది రిజిస్టర్ ను తీసుకోని అందులో ఉన్న వారి పేర్లను ఒక్కొక్కరిని పిలుస్తూ డ్యూటీకి వచ్చారా లేదా అని చెక్ చేసిరాత్రి పూట కనీసం ఇద్దరూ డాక్టర్ లు డ్యూటీచేయాలన్నారు. ఓపి, ఇడిడి, ల్యాబ్ టెస్ట్ తదితర రిజిస్టర్‌లను చూసి పీహెచ్సి, సిఎచ్‌సి రెండు ఒకేదగ్గర ఉన్నాయని ఓపి సంఖ్య కూడా అందుకు తగ్గట్టు ఉండాలన్నారు. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి



వచ్చేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఓపి కి వచ్చే ప్రతీవారికీ మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య టెస్ట్ లు చేయాలన్నారుఅనంతరం ఇన్ పేషెంట్ వార్డ్‌కి వెళ్లి ఏఏ సమస్యతో అడ్మిట్ అయ్యారని నేరుగా పెషేంట్‌లనే కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు .ఏమైంది మీకు, ఎన్ని రోజులు అవుతుంది అడ్మిట్ అయ్యి ఇక్కడ ఎలా ఉంది వైద్యం, డాక్టర్‌లు అందుబాటులో ఉంటున్నారా, భోజనం బాగుంటుంద అని కలెక్టర్ ఆరా తీశారు. చాలా మంది పెషేంట్‌లు వైద్యం చాలా బాగుంది అని అడ్మిట్ అయిన నాటినుండి ఇప్పటికి చాలా మెరుగ్గా ఉందని. కోలుకుంటున్నామని భోజనం కూడా బాగుంటుందని కలెక్టర్ కి వివరించారుఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇప్పటి వరకు ఎంత ఖర్చు అయ్యింది.. ఇసుక, మొరంఎంత పట్టింది. ఎంత తీసుకుంటున్నారు రవాణాకి అని లబ్ధిదారున్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చివర గా కేజీవిబి ని సందర్శించి... పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు బాగా చదువుతున్నారా ఏసబ్జెక్ట్ లో మార్కులు ఎలా వస్తున్నాయి అని విద్యార్థులను అడిగి



తెలుసుకున్నారు. మాథ్స్ టీచర్ ను పిలిచి ఇటీవల జరిగిన ఎఫ్ఎ పరీక్షలో ఎంత మందికి మంచి మార్కులు వచ్చాయి ఎంతమందికి తక్కువ మార్కులు వచ్చాయాని అడిగారు .గత సంవత్సరం ఈ కెజివిబి నుండి తక్కువ మార్కులు స్కోర్ చేసారని. ఈసారి అత్యధిక మార్కులు వచ్చేలా టీచర్‌లు, విద్యార్థులు కష్ట పడాలన్నారు. ప్రయివేట్ కి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు డిజిటల్ బోధన, ఈఎఫ్. బి ప్యానల్ లాంటి మెరుగైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని ఇందుకు తగ్గట్టు గా విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలన్నారు. అనంతరం వంటగదిని, స్టోర్ రూమ్ కి వెళ్లి వంటకు ఉపయోగించే సరుకులు నాణ్యత తో కూడి ఉన్నాయా లేదా అని కలెక్టర్ పరిశీలించారు .ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అంభికసోని, మండల తహసీల్దార్ రామానుజ చారి, వ్యవసాయ శాఖ మండల అధికారి విధ్యకార్ రెడ్డి, వైద్యశాఖ మండల అధికారి డాక్టర్ శ్రీనివాస్ , విద్యాశాఖ మండల అధికారి ఇర్రి వెంకట్ రెడ్డి ,ఆర్ ఐ వంశీకృష్ణ, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ గీత, ఏఈవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

*తరిగొప్పుల, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

స్వరాష్ట్ర భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అర్పించిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని సోలిపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాములు ఆధ్వర్యంలో గురువారం జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఆచార్య వృత్తిలో కొనసాగుతూనే స్వరాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ చేసిన కృషి గొప్పదని, ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని, తన జీవితాన్ని స్ఫూర్తి గా తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు.



కార్యక్రమంలో ఉపాధ్యాయులు కార్తీక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీతకార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి



*రఘునాథపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తి మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం 5వేలకోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో కల్లుగీత కార్మిక సంఘం మండల సమావేశం మండల అధ్యక్ష కార్యదర్శులు బుర్ర లక్ష్మీనారాయణ, కుర్ర రాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పాల్గొని అనంతరం మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 375 సంవత్సరాల క్రితమే ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ తాలూకా కిలాషాపూర్ గ్రామంలో గౌడకులంలో పుట్టిన సర్దార్ సర్వాయి పాపన్న కల్లుగీత వృత్తి చేసి జీవనం కొనసాగిస్తున్నారు. ప్రమాదవశాత్తు తాటిచెట్లపై నుండి పడి తీవ్రగాయాల పాలైన పర్మినెంట్ డిజిబిలిటి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియాలు 1కోట్ల 94లక్షలు రూపాయలు మంజూరై సంవత్సరం గడిచిన ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్ల అట్టి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా డబ్బులు అందలేదని, దానితో అట్టి కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా నిధులను విడుదల చేసి కల్లుగీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నామని చెప్పారు. అదేవిధంగా కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి నూతనంగా ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్టులను జిల్లాలోని 11వేల మంది సభ్యత్వం కలిగి ఉన్న 1600మందికి ఇచ్చారు. మిగతా కల్లుగీత కార్మికులకు తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఖిలాషాపూర్ గ్రామంలో అమరవీరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర దూడల యాదగిరి గారి ఫోటోకు పూలమాలవేసి ప్రారంభమైన రఘునాథపల్లి మండలకేంద్రంలో సభ జరిగింది. అనంతరం రాష్ట్ర గౌరవ సలహాదారులు భీమగోని చంద్రయ్య మాట్లాడుతూ హనుమకొండ హైవే నానుకొని ఉన్న రఘునాథ్ పల్లి మండలం నుండి ఖిలాషాపూర్ ఎంట్రన్స్‌లో సర్దార్ సర్వాయి పాపన్న కళాతోరణం పెట్టాలని, ప్రభుత్వం జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పేరు నామకరణ చేయాలని కోరుతూ. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బాల్నేరాజయ్య టిసిఎస్ అధ్యక్షులు బండమీది వెంకన్న, రంగు మురళి, రంగు శేఖర్, గడ్డం కుమార్, బండమీద ఐలయ్య, కోడి దోటి శంకర్, ముప్పిడి వీరస్వామి, శాగ కుమార్, మీసాల కుమారస్వామి, అల్లిబిల్లి నరసయ్య, రాపాక కుమార్, రాజకుమార్, దూడల ఉపేందర్, మీసాల యాదగిరి, మీసాల రాజయ్య, నాసగోని కొండయ్య, సుమన్, ఉమ్మగొని రాజు, ఆలేటి యాదగిరి, పాలేటి యాదగిరి, కత్తి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం..

నర్మెట, ఆగస్టు 6 ప్రభాతవార్త :

పుట్టిన శిశువుకు గంటలోపు తల్లి ముర్రుపాలు పట్టాలని తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, ఆరునెలల వరకు డబ్బాపాలు తేనే నీరు పోయరాదని అంగన్వాడీ టీచర్లు తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలకేంద్రంలోని ఐదవ సెంటర్లలో బుధవారం గర్భిణీలకు బాలింతలకు ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. తల్లిపాలతో శిశువులలో రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వారు తెలిపారు. ఆరు మాసాలు నిండిన అనంతరం తల్లిపాలతో పాటు బాలామృతం 9నెలల నుండి అనంతరం పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలుతో పాటు తల్లిపాలు అందించాలని తెలిపారు. రెండు ఏళ్ల వయసు వరకు బిడ్డలకు తల్లిపాలు క్రమం తప్పకుండా ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సిరిమల్లె విజయలక్ష్మి రజిత కుమారి, సుజాన, శోభ దేవి, సరూపరాణి, బాలింతలు గర్భిణీలు, కిశోర బాలికలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సపొందుతూ యువకుడు మృతి

*నర్మెట, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వెల్దండ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శివంగుల అభిషేక్ (18) తల్లిదండ్రులు హైదరాబాదుకు వెళ్లి ఏదైనా పని చేసుకోమని మందలించగా మనస్తాపం, చెంది మంగళవారం వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తమై వరంగల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుని తండ్రి శివంగుల కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నైనాల నగేష్ తెలిపారు.

# ప్రజా శ్రేయస్సుగా విద్య వైద్యం

**- ఆచార్య డి. నరసింహా రెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6 ప్రభాతవార్త :*





"ప్రజా శ్రేయస్సుగా విద్య, వైద్యం" అని హైదరాబాద్ లోని, యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్, విశ్రాంత ఆర్థిక శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య డి.నరసింహ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ కే.జయశంకర్ 13వ స్మారక ఉపన్యాస కార్యక్రమం" సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర ఉద్యోగులు, బోధనా ఉద్యోగులను ఉద్దేశించి అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేశారు. డాక్టర్ కే.జయశంకర్ జయంతి రోజున ఆయనకు నివాళి అర్పిస్తూ, డాక్టర్ జయశంకర్ సామజిక ప్రజాస్వామ్య తెలంగాణను కలగన్నారు. డాక్టర్ జయశంకర్ నేటి తరానికి ఆదర్శం, న్యాయం కోసం, అసమానతల తొలగింపుకు కృషి చేశారన్నారు. గొప్ప ఉదాహరణ, ముందు చూపు గల వ్యక్తీ అన్నారు. అభివృద్ధి అంటే మౌలిక వసుతులు, తలసరి ఆదాయం, స్థూల జాతీయ ఉత్పత్తి మాత్రమే కాదు అన్నారు. విద్య ఆరోగ్యం ద్వార మాత్రమే శ్రేయస్సు సాధ్యం అన్నారు. అ దీశగా రాష్ట్రాలు అడుగులు వేయాలన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ కొన్నిట వెనుకబడి ఉంది అన్నారు. సంక్షేమ ధృకృథం అవసరం అన్నారు. అయన అజెండాను సంపూర్ణం చేయాలన్నారు. యువతలో సామర్థ్యలోపం ఉందన్నారు. ప్రాథమిక స్థాయిలో అబ్యాసన పట్నాలు పెరగాలని, అబిజ్ఞా సామర్థం దక్షిణ భారత రాష్ట్రాలతో పోల్చుకుంటే వెనుకబడి ఉన్నామన్నారు. ప్రాధమిక విద్యలో మాత్రమే కాదు ఉన్నత విద్యలో కుడా అదే గణాంకాలు కనపడుతున్నాయి అన్నారు. విద్య, వైద్య శ్రేయస్సు ద్వార ఉత్పాదకత పెరుగుతుందన్నారు. బాలికలు, మహిళలలో రక్తహీనత ఎక్కువగా ఉందన్నారు. ప్రజల జీవన నాణ్యతతోనే శ్రేయస్సు అన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో పోల్చుకుంటే ఆల్కహాల్ వినియోగం ఎక్కువ అన్నారు. స్థిరమైన అభివృద్ధి దిశగా లక్ష్యాలు ఉండాలన్నారు. ప్రస్తుత గణాంకాలు, పి.పి.టితో ఉపన్యసించారు. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడతూ గొప్ప మానవతావాది, తెలంగాణా స్వాపినికుడు, విద్యా వేత్త, దూరదృష్టి గల వ్యక్తీ డాక్టర్ కే.జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ మెమోరియల్ ట్రస్ట్ అధ్వర్యంలో 12స్మారక ఉపన్యాసాలు విశ్వవిద్యాలయ సహకారం తో తెలంగాణా విద్య, అబివృద్ధి అంశాలపై నిర్వహించామన్నారు. విశ్వవిద్యాల యంలో డాక్టర్ కే. జయశంకర్ పేరా గోల్డ్ మెడల్‌ను ఇన్స్టిట్యూట్ చేసాం అన్నారు. విశ్వవిద్యాలయం ప్రస్తుత అంశాలపై నిరంతరంగా స్మారక ఉపన్యాసాలు నిర్వహించాలి అన్నారు. విశ్రాంత కామర్స్ విభాగ ఆచార్యులు, మాజీ రిజిస్ట్రార్, డాక్టర్ కే జయశంకర్ మెమోరియల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ ఆచార్య ఎ.శంకర య్య మాట్లాడుతూ గొప్ప పరిపాలన దక్షుడు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషా నిపుణుడు, గొప్ప నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తీ డాక్టర్ కే. జయశంకర్ అని కొనియాడారు, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి తన అద్యక్ష ఉపన్యాసంలో కాకతీయం విశ్వవిద్యాలయం అకాడమిక్ గా చాల ముందుకు వెళ్ళుతుందని, ఉన్నత విద్యలో విశ్వవిద్యాలయం తన ప్రాధాన్యత కొనసాగిస్తుంది అన్నారు. తెలంగాణలో తన స్థాన్నని ఉన్నతం చేసుకుంటుంది అన్నారు. విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబిలీ ఉత్సవాలలో అడుగిడుతున్న సందర్భంలో ప్రభుత్వం నుంచి అబివృద్ధి పనులకు నిధులు రాబట్టటంలో సహకరించి చొరవ చూపాలి అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం వందన సమర్పణ గావించారు, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ స్వాగతం పలికారు. సభ ప్రారంభంలో డాక్టర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్మారక ఉపన్యాస కర్తను శాలువా, జ్ఞాపిక, బోకేతో సన్మానించారు, విశ్వవిద్యాలయ బి.సిసెల్ సంచా లకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులుతో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఆచార్యులు, డాక్టర్ కే. జయశంకర్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# బిబిసి తో విశ్వసనీయ సమాచారం

**- ఆచార్య వల్లూరి రాంచంద్రం**

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6 ప్రభాతవార్త :*




కేయూ రిజిస్ట్రార్ నేడు పోటీ ప్రపంచంలో కూడా బీబీసీ న్యూస్ ఛానల్ విశ్వసనీయతకు డోకా లేదని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాంచంద్రం అన్నారు. ఈ రోజు కాకతీయ యూనివర్సిటీ, దూరవిద్య న్యూసెమినార్ హాల్‌లో బుధవారం బిబిసి కలెక్టివ్ న్యూస్ రూమ్ అండ్ బిబిసి తెలుగు ఛానల్ ఆధ్వర్యంలో జర్నలిజం విద్యార్థులకు ఔట్ రీచ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరి రామచంద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని వార్తలు సేకరించడంలో బిబిసి న్యూస్ ఇండియా ప్రపంచ దేశాలలో ప్రఖ్యాతి పొందిందని, రాష్ట్రంలో బిబిసి తెలుగు న్యూస్ విస్తరణతో తెలంగాణలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ అండ్ కల్చర్, బీబీసీ న్యూస్ ఇండియా విభాగాధిపతి, ఇక్బాల్ అహ్మద్ కీలకోపాన్యాసం చేస్తూ బీబీసీ ఛానల్ ద్వారానే విశ్వసనీయ సమాచారం ప్రజలకు చేరవేస్తున్నారని, బిబిసి ఛానల్ ప్రజలు ఆకర్షించే కథనాల్లో, కచ్చితత్వం, విశ్వసనీయత, ఉండటం వల్లనే బీబీసీ ప్రపంచంలో ప్రజల మన్నలను పొందుతున్నదని తెలిపారు. 2017లో బీబీసీ రెండు డిజిటల్ భాషల్లో ఉండేది. అందులో ఒకటి హిందీ మరొకటి తమిళ భాషల్లో వెలువడేది. అటువంటిది 2017 తర్వాత బీబీసీలో ఆరు భాషల్లోకి విస్తరించిందని తెలిపారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రంలో కూడా బిబిసి తెలుగు ఛానల్‌ను ప్రవేశపెడుతున్నామని, బిబిసిలో ఒక కథనం పబ్లిష్ అయితే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంటుందని అన్నారు. అందువల్ల బిబిసి ఛానల్ లో పనిచేయాలని ఉద్దేశంతో విద్యార్థులు ముందుకు వస్తే ఉద్యోగంతో పాటు, మంచి వేతనం లభిస్తుందని అన్నారు. సమావేశానికి దూరవిద్య కేంద్రం డైరెక్టర్, జర్నలిజం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య సురేష్ లాల్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఏఐ, చాట్ జిపిటి లాంటి అత్యాదునిక టెక్నాలజీ ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు విషయ పరిజ్ఞానం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ మాట్లాడుతూ బీబీసీ ఔట్ రీచ్ ట్రైనింగ్ స్కీం ద్వారా విద్యార్థులు ఎన్నో మెలకువలు తెలుసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.బిక్షాలు, బీబీసీ ఛానల్ అసిస్టెంట్ ఎడిటర్, అనిల్, అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, డాక్టర్ శ్రీకాంత్,డా. సుధాకర్, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు,ఈర్ల సురేందర్,ప్రనూప్ పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**రేగొండ రెండో ఎస్ఐ మహమ్మద్ షాఖాన్**

*రేగొండ ఆగస్టు 6 ప్రభాతవార్త :*



మద్యం సేవించి వాహనాలు నడప రాదని రేగొండ రెండో ఎస్ఐ మహమ్మద్ షాఖాన్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం మండల కేంద్రంలోని పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై ఇందిరమ్మ బొమ్మ వద్ద వాహనదారులను బ్రీత్ అనలైజర్ తో తనిఖీ చేపట్టారు. వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్లు లేనివారికి జరిమానా వేశారు. ఈ సందర్భంగా ఎస్సై షాఖాన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులను చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని, కుటుంబాలను రోడ్డుపాలు చేసి జీవితాలను అర్ధాంతరంగా ముగించవద్దని ఆయన సూచించారు. వాహనాలకు అన్ని రకాల పత్రాలు ఉంచుకోవాలని, తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ జయంతిని మరిచిన బి ఆర్ ఎస్ నాయకులు

*చిట్యాల, ఆగస్టు 6 ప్రభాతవార్త;*

తెలంగాణ సిద్ధాంతకర్త, కీర్తిశేషులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను బి ఆర్ ఎస్ నాయకులు నిర్వహించకుండా మర్చిపోయారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పునాదు లు వేసి నడిచిన మహానేతను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహించడం అనవాయితీగా ఉండేది. మండలంలో ని నాయకులు బుధవారం జరిగిన జయంతి వేడుకలను నిర్వహించకపోవడం విమర్శలకు తావిస్తుంది. జయంతి వేడుకలను మరచినా..!? రానున్న వర్ధంతి వేడుకలైన నిర్వహించాలని కార్యకర్తలు కోరుచున్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందన్నీయం

*భూపాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త*

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి భూపాలపల్లి ప్రభుత్వ 100 పడగల ఆసుపత్రిలో చైర్మన్ అయిలి మారుతి ప్రతిరోజు ఉచిత భోజనం అందజేస్తున్నారు. అలాగే ఈరోజు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జయశంకర్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఈరోజు డిపిఆర్ఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా భోజనాన్ని హాస్పటల్ కు వచ్చినవారికి అన్నం వడ్డించారు అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ ఫౌండేషన్ ద్వారా ప్రతిరోజు ఉచిత అన్నదానం చేయడం చాలా అభినందనీయమని అలాగే ప్రతిరోజు ఇంతమందికి అన్నం పెట్టాలంటే చాలా ఇబ్బందులతో కూడుకున్నది కాబట్టి జయశంకర్ ఫౌండేషన్ సంస్థకు దాతలు ముందుకు వచ్చి నిధులు అందజేయాలని అలాగే నా వంతు కూడా సహాయక సహకారాలు అందజేస్తానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దీదివీ (డిస్టిక్ కోఆర్డినేటర్) గుర్రం తిరుపతి , జయశంకర్ ఫౌండేషన్ ఇన్చార్జ్ ఆకుల ప్రతాప్ మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు.




# యూనివర్సిటీ హాస్టల్స్‌కు సెలవులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ క్యాంపస్‌లోని వసతి గృహాలు, కామన్ మెస్‌లకు ఈనెల 8 (శుక్రవారం) నుంచి 18 (సోమవారం) వరకు షార్ట్ టర్మ్ సెలవులు ప్రకటిస్తున్నట్టు వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్ బుధవారం ఒక సర్క్యులర్ విడుదల చేసారు. ఈ షార్ట్ టర్మ్ సెలవులలో వసతి గృహలల్లో రిపేర్‌లు, రేన్నోవేషన్‌లు చేపట్టనున్నటు పేర్కొన్నారు. విద్యార్థులు తమ తమ సామాన్లతో రూమ్‌లు ఖాళి చేయాలని, అదే విధంగా విద్యార్థులు విధిగా రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ఆగష్టు 15 వ తేది నుంచి రెన్యువల్‌కు దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చు అన్నారు. హాస్టల్ రెన్యువల్‌లను అడ్మిషన్‌ల రెన్యువల్‌లతో అనుసంధానిస్తునట్టు, నియమిత రెన్యువల్ ఫీజు చెల్లించిన వారికీ న్యూ హాస్టల్‌లో వసతి కల్పిస్తామని, వారికీ మాత్రమే మెస్ సౌకర్యం కల్పిస్తామని, విద్యార్థులు గమనించాలని ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాలన విభాగాన్ని సందర్శించిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6 ప్రభాతవార్త :*

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ప్రభుత్వ పాలన విభాగం సందర్శన బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలనా మానవ వనరుల విభాగాన్ని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా విభాగం అధిపతి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు విభాగం పనితీరును సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా డా. బండ ప్రకాష్ మాట్లాడుతూ విభాగంలో విద్యార్థుల ప్రయోజనార్థం పలు సూచనలు సలహాలు అందజేశారు. విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా. చీకటి శ్రీను, డా. ఉమశంకర్, డా. మోహన్ డా.నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ నాయకులు

*భూపాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డు కాంగ్రెస్ నాయకులు వైనాల శోభన్ బాబు మరియు 16 వ వార్డు సుభాష్ కాలనీ రామ్ నగర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కొయ్యడ రమేష్ వారితో పాటు దాదాపు 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఓ సైబర్ వారియర్ గా పనిచేయాలి

**ఎస్సై హేమ.**

*చిట్యాల, ఆగస్టు 6 ప్రభాతవార్త:*



రాష్ట్రవ్యాప్తంగా సైబర్ క్రైమ్ నేరాలు పెట్రేగిపోతున్న నేపథ్యంలో వాటిపై అవగాహన కల్పించుకొని, ప్రతి విద్యార్థి ఒక్కో సైబర్ వారియర్ లాగా పనిచేస్తూ వాటి నిర్మూలన కు కృషి చేయాలని ట్రైనీ ఎస్సై హేమ కోరారు. మండలంలో ఓ డితల శ్రీ వివేకానంద హైస్కూల్లో సైబర్ నేరాలపై బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హేమ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కిరణ్ కరే ఉత్తర్వుల మేరకు, ఎస్సై శ్రావణ్ కుమార్ ఆదేశాలతో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ప్రధానంగా సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ లలో ఏపీకే ఫైల్ ని డౌన్ లోడ్ చేయకూడదని, ప్రైవసీ మూడ్ ఆన్ చేసుకోవాలని పేర్కొన్నారు. పరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో పరిచయాలు పెంచుకోరాదని స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించి, వారిలో చైతన్యం నింపాలని ఆమె కోరారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఎస్సై హేమ కోరారు. సదస్సులో ప్రిన్సిపాల్ గోళ్ళ సతీష్, కానిస్టేబు ల్స్ రంజిత్, రమణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుష్మాస్వరాజ్‌కు నివాళ్లర్పించిన బిజెపి నాయకులు

*నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త*

కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతి సందర్భంగా బుధవారం బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు స్వరాజ్యం సాధించి పెట్టిన మహోన్నతులలో ప్రముఖులు,కేంద్ర మాజీ మంత్రి,పద్మ విభూషణ్, చిన్నమ్మ సుష్మా స్వరాజ్ గారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో వారి పోరాటం మరువం,తెలంగాణ ప్రజల గుండెల్లో సుష్మ స్వరాజ్ స్థానం పదిలమని,తెలంగాణ చరిత్రలో ఆమె పాత్ర అమరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి, మండల కోశాధికారి మురికి మనోహర్,ఓబీసీ మోర్చా మండల నాయకులు ములుక రాజేష్,మండల సీనియర్ నాయకులు కొండ్లె రమేష్,తడుక బీమ్, సుధగాని ప్రమోద్, కడియల విజయ్, కొండైలుపల్లె గ్రామ పార్టీ అధ్యక్షులు కొనుకటి సుధాకర్, దేవేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో గద్దర్ కు ఘన నివాళి

*భూపాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త*




ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న 3వ వర్ధంతిని భూపాలపల్లి పట్టణం తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పిక కిరణ్ అధ్వరములో సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ముఖ్య అతిథిగా కామ్రేడ్ గద్దరన్న చిత్రపటానికి పూలదండలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టయ్య మాట్లాడుతూ కామ్రేడ్ గద్దర్ అన్న తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధన ప్రజాసామిక తెలంగాణ ప్రజా స్వామిక తెలంగాణ కోసం ప్రజలు పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని గద్దర్ అన్న విప్లవ సాంస్కృతికోద్యమ సారధి ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న తన ఆట,పాట మాటతో పాలకవర్గాల దోపిడి దౌర్జన్యాలపై ప్రజల్ని చైతన్యవంతం చేయడమే కాకుండా ప్రజా ఉద్యమాల వైపు నడిపించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది, యువతరాన్ని విప్లవ ఉద్యమం వైపు ఆకర్షించడంలో ఆయన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత దోహదం చేశాయి. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి గని కార్మికులను సమీకరించడానికి బాయి నుండి బాయి.కార్యక్రమం తెలంగాణ కొంగు బంగారం సింగరేణిలో ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఆయన ఆట పాట మాటను నిర్మూలించడానికి రాజ్యం కాల్చిన తూటాలను సైతం ధిక్కరించి రాజ్య హింసను దోపిడి వ్యవస్థను ఎండ కట్టింది. సాంస్కృతికోద్యమానికి ఆయన లోటు ఎనలేనిది, ప్రజా గళాలు, కళాలు కలుషితమవుతున్న నేటి సాంస్కృతిక ఉద్యమ, భావవాదం వైపు కొట్టుకుపోతున్న తరుణంలో ఆయన లోటు తీర్చలేనిది. ఆయన వదిలి వెళ్ళిన విప్లవ సాంస్కృతిక ఉద్యమ బాధ్యతను భుజానికి ఎత్తుకుందాం ఇదే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. అమరుడు గద్దర్ అన్నకు సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రజా సంఘాలు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు. దాసరి జనార్ధన్, దుబాసి పార్వతి, కర్ణాటక సమ్మయ్య, అయితే బాపు, కోడిమేత సరస్వతి, సంజీవ్ , వావిలాల లక్ష్మణ్ , దేవి సత్యం, రాసమల్ల భద్రయ్య, జైపాల్ సింగ్, అక్కల బాపు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించారు

**శృంగారపు రంగాచారి.**

*చిట్యాల, ఆగస్టు 6 ప్రభాతవార్త:*

తెలంగాణ సిద్ధాంతకర్త, కీర్తిశేషులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91 జయంతి వేడుక లను మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షుడు భగవతా చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారపు రంగాచారి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వేసిన పునాదులతోనే సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలంగాణ యావత్ ఆయన సేవలను స్మరించుకోవాలని, ఆయన ఆశయ బాటలో పయనించాలని అన్నారు. జయశంకర్ సార్ విశ్వబ్రాహ్మణ కులం లో జన్మించడం తమకెంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం యుగంధర్ ఆధ్వర్యంలో కళాశాలలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను నిర్వహించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షుడు జన్నె యుగంధర్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను, ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య హాజరయ్యారు. అలాగే జూకల్ హైస్కూల్లో జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది జన్మదిన వేడుకలు

*ఖానాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త*



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే నర్సంపేట అభివృద్ధిలో తన మార్కును చూపించినటువంటి నాయకుడు, పాకాలకు గోదావరి నీటిని అందించిన పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ గార్ల కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే మోలానా, కాస ప్రవీణ్, వల్లేపు శ్రీను, కోరే సుధాకర్, వేజిల్లా కిషన్ రావు, కుందన పెల్లి శైలజ, ఎస్ కే యాకుబ్ పాషా, బంధారపు శ్రీను, తేజావత్ బాలు నాయక్, ఎండి అజార్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ట్రాక్టర్‌ను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**బాధితులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు**

*ఖానాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త*



గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌ను డిజిల్ పోసి నిప్పు అంటించి ధ్వంసం చేయడంతో బాధితులను మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాశ్‌రావు బుధవారం పరామర్శించారు. ఖానాపూర్ మండలంలోని మనుబోతుల గడ్డ బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు బానోత్ ఈర్యా నాయక్ స్వరాజ్ ట్రాక్టర్‌ను మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు డీజిల్ పోసి అగ్గిపుల్లతో అంటించారు. ఇంతకుముందు కూడా ఇదే గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుల ట్రాక్టర్ కూడా నిప్పుతో అంటించినట్లు ఇది ఎవరో కావాలని వారిని టార్గెట్ చేసి ఆర్థికంగా దెబ్బ కొట్టాలని చూస్తున్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.విషయం తెలుసుకున్న ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఈర్యానాయక్ గారిని పరామర్శించి ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎస్సై మాట్లాడి దీనికి బాధ్యులైన వారిని వీలైనంత తొందరలో పట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలోస్థానిక మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లెపు శ్రీను, మాజీ ఎంపీటీసీ పూలు నాయక్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తేజావత్ బాలు నాయక్, మాజీ కో ఆప్షన్ ఎస్.కె మస్తాన్, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ ఎస్.కె నాగుల్ మీరా, శివరాత్రి కుమార్, లాలు కిస్తు ఈర్యానాయక్, దోలి నరసింహా మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది జన్మదిన వేడుకలు

*నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త*



నల్లబెల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు బస్టాండ్ సెంటర్ లో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి మాజీ జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి, తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట అభివృద్ధి ప్రదాత, నల్లబెల్లి ముద్దుబిడ్డ తెలంగాణ భవిష్యత్‌కు సూచిక, వర్తమాన రాజకీయాలకు అతీతుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి,మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ ఇంచార్జ్ ఇంగ్లీ శివాజీ,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, యూత్ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.